

రాజీ మార్గమే రాజమార్గం

వివరాలు 3 లో



RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM



## విలేకరులు కావలెను

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0



ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :225 సంపాదకులు: కలిచేటి వెంకయ్య ఆదివారం 12 జులై 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad




# మోదీకి న్యూజిలాండ్ గడ్డపై 'హాకా' నృత్యంతో స్వాగతం

- న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ
- మావోరీ ఆదివాసీల 'హాకా' నృత్యంతో ఘన స్వాగతం
- 40 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్‌కు వెళ్లిన తొలి భారత ప్రధాని
- ఇరు దేశాల సంబంధాలు 'వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి
- భారత్, న్యూజిలాండ్ మధ్య రెండు స్నేహపూర్వక ఫుట్‌బాల్ మ్యాచ్‌ల ప్రకటన

**సింధూరదర్శిని:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి న్యూజిలాండ్ పర్యటనలో అపూర్వ గౌరవం లభించింది. సుమారు 40 ఏళ్ల తర్వాత ఓ భారత ప్రధాని న్యూజిలాండ్‌లో పర్యటించడం ఇదే ప్రథమం. ఆక్లాండ్‌లోని గవర్నమెంట్ హౌస్‌లో ప్రధాని మోదీకి ఆ దేశ ఆదిమవాసీ మావోరీ తెగ తమ సాంప్రదాయ 'హాకా' నృత్యంతో గంభీరంగా స్వాగతం పలికింది. శక్తివంతమైన కదలికలు, ప్రత్యేకమైన హావభావాలతో ప్రదర్శించే 'హాకా' నృత్యం, తమ దేశానికి వచ్చిన గౌరవనీయ అతిథులకు స్వాగతం పలకడానికి, బలం, ఐక్యతకు చిహ్నంగా మావోరీలు ప్రదర్శిస్తారు. అనంతరం న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టఫర్ లక్సన్, మోదీని ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని ఆహ్వానించారు. ఈ పర్యటనలో ఇరు మిగతా 2లో...

## ఈ నెల 14న తెలంగాణ వ్యాప్తంగా కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చిన ఏబీవీపీ

- ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విషయంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తోందన్న ఏబీవీపీ
- వీటిపై ఆధారపడి 20 లక్షల మంది విద్యార్థులు చదుకుంటున్నారని వెల్లడి
- ప్రభుత్వం, ప్రైవేట్ కాలేజీలు కలిసి విద్యార్థులను మోసం చేస్తున్నాయని మండిపాటు




వివరాలు 2 లో

## సీఎం రేవంత్‌ను కలిసిన ఎమిరేట్స్ విమాన సంస్థ వైస్ ప్రెసిడెంట్

- రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మహమ్మద్ సార్ధన్
- రాష్ట్రానికి ఎమిరేట్స్ సేవలను పెంచాలని కోరిన రేవంత్
- రాష్ట్రానికి రెండు కొత్త విమానాశ్రాయాలు వస్తున్నాయని చెప్పిన సీఎం




2 లో



గోదావరి పుష్కరాలు- 2027


## దేశానికే ఆదర్శం

- సమన్వయంతో శాశ్వత అభివృద్ధి పనులు చేపడతాం
- పురపాలక శాఖ మంత్రి డా. పి.నారాయణ, పర్యాటక, సాంస్కృతిక & సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం ,సింధూరదర్శిని:** గత గోదావరి పుష్కరాల్లో సుమారు 4 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేయగా, ఒక్క రోజే 68 లక్షల మంది స్నానాలు చేసిన నేపథ్యంలో, ఈసారి 12 రోజుల పుష్కరాల్లో దాదాపు 10 కోట్ల మంది యాత్రికులు గోదావరి తీరం చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని పురపాలక శాఖ మంత్రి డా. పి. నారాయణ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఆ స్థాయికి తగిన విధంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు రూపొందించి నిర్మాణాత్మకంగా పనిచేయాలని వారు సూచించారు. స్థానిక రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ (ఆర్ఎంసీ) కార్యాలయ సమావేశ మందిరంలో గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రులు అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పురపాలక శాఖ మంత్రి డా. పి. నారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, మిగతా 2లో...

# వియత్నాంలో ఘోర బోటు ప్రమాదం

- సీఎం చంద్రబాబు తీవ్ర విచారం
- వియత్నాం బోటు ప్రమాదంలో ముగ్గురు ఏపీ వాసుల మృతి
- ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- బాధితులను ఆదుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం
- మృతదేహాల తరలింపునకు చర్యలు చేపట్టాలని సూచన



**అమరావతి, సింధూరదర్శిని:** వియత్నాంలో జరిగిన పర్యాటక బోటు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విహార యాత్రకు వెళ్లి రాష్ట్ర వాసులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వెలిబుచ్చారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వివరాల్లోకి వెళితే, ఓ మొబైల్ కంపెనీ తరఫున మిగతా 2లో...

## ఉద్యోగుల సమస్యల పరిష్కానికి ప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉంది

- ఈనెల 21న మరో సారి సమావేశం
- సచివాలంయలో ఏపి జేఏసీ అమరావతి ఉద్యోగ సంఘాల నేతలతో సమావేశంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్ధసారధి, అనగాని సత్యప్రసాద్ వెల్లడి



వివరాలు 2 లో

# కడపలో కరోనాకు అడ్డుకట్ట వేయండి

- కలెక్టర్, డీఎంహెచ్ వోకు ఫోన్లో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆదేశం
- కేసులు నమోదైన ప్రాంతాల్లో కొవిడ్ నిబంధనలు అమలు చేయండి
- రద్దీ ప్రాంతాల్లో మాస్క్ ధరించడం తప్పనిసరి చేయండి
- వియత్నాంలో కడప వారి దుర్మరణంపై మంత్రి సవిత దిగ్భ్రాంతి
- బాధిత కుటుంబానికి అండగా ఉంటాం
- ఎప్పటికప్పుడు విదేశాంగ అధికారులతో మాట్లాడుతున్నాం : మంత్రి సవిత

**అమరావతి, సింధూరదర్శిని:** కడప జిల్లాలో కరోనా మహమ్మారి వ్యాప్తి చెందకుండా అడ్డుకట్ట వేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆదేశించారు. అదే సమయంలో కరోనా నివారణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కొవిడ్ -19 నిబంధనలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ ను, డీఎంహెచ్ వో రవిబాబును ఫోన్లో ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కడపలో ఎనిమిది కరోనా కేసులు నమోదు కావడమే కాకుండా ఇద్దరు మృతి చెందడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆందోళన వ్యక్తంచేశారు. తక్షణమే కరోనా కేసులు నమోదైన ప్రాంతాల్లో కొవిడ్ -19 నిబంధనలు అమలు మిగతా 2లో...



# మోదీకి న్యూజిలాండ్ గడ్డపై 'హాకా' నృత్యంతో స్వాగతం

**(మొదటిపేజీ తరువాయి)**

దేశాల నాయకులు ద్వైపాక్షిక సంబంధాలను 'వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుతున్నట్లు ప్రకటించారు. దీనికోసం 'రోడ్‌మ్యాప్ టు 2030'ను కూడా ఆవిష్కరించారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, సాంకేతికత, వ్యవసాయం, విద్య, పర్యాటకం వంటి రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించే దిశగా భారత్, న్యూజిలాండ్ మధ్య రెండు స్నేహపూర్వక ఫుట్‌బాల్ మ్యాచ్‌ల సిరీస్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కాగా, ప్రధాని మోదీకి హాకా నృత్యంతో స్వాగతం పలుకుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# ఈ నెల 14న తెలంగాణ వ్యాప్తంగా కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చిన ఏబీవీపీ




**హైదరాబాద్, సింధూరదర్శిని:**
ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై తెలంగాణ ప్రభుత్వం అలసత్వం వహిస్తోందని ఏబీవీపీ విమర్శించింది. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లలో జరుగుతున్న ఆలస్యాలను నిరసిస్తూ ఈ నెల 14న రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్‌కు పిలుపునిస్తున్నట్టు ఏబీవీపీ ప్రకటించింది. వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు ఈ ప్రకటన చేశారు. రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి చదువుకుంటున్నారని రాంబాబు తెలిపారు. ప్రభుత్వం సకాలంలో ఫీజు విడుదల చేయకపోవడంతో రూ.11వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రతి సంవత్సరం 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, వేల మంది సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీలు, ప్రభుత్వం కలిసి విద్యార్థులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కేంద్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర నాయకులు మదూరి సందీప్ రావు, జూపల్లి దీపిక, ఆరిపెల్లి సుజిత్, బెల్లం కార్తీక్, వేల్పుల రాజ్‌కుమార్, గుగులోత్ నవీన్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ ను కలిసిన ఎమిరేట్స్ విమాన సంస్థ వైస్ ప్రెసిడెంట్




హైదరాబాద్, సింధూరదర్శిని: ప్రముఖ అంతర్జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సార్ధన్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమిరేట్స్ వైమానిక సంస్థ 25వ వార్షికోత్సవాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జూబ్లీహిల్స్‌లో ఈ భేటీ జరిగింది. తెలంగాణలో రెండు కొత్త విమానాశ్రయాల నిర్మాణం జరగబోతోందని రాష్ట్రానికి ఎమిరేట్స్ విమాన సర్వీసులను మరింత పెంచాలని ఈ సందర్భంగా సార్ధన్ ను రేవంత్ రెడ్డి కోరారు. దీంతో, హైదరాబాద్‌కు ఏ-380 విమాన సర్వీసులు ప్రారంభించేందుకు ఎమిరేట్స్ సంస్థ ఆసక్తి చూపించింది. ఎమిరేట్స్‌కు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అంతేకాకుండా గచ్చిబౌలి స్పోర్ట్స్ యూనివర్సిటీకి స్పాన్సర్‌షిప్ అందించాలని రేవంత్ రెడ్డి కోరగా, ఎమిరేట్స్ వైస్ ప్రెసిడెంట్ సానుకూలంగా స్పందించారు. త్వరలో తెలంగాణలో వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో కొత్త విమానాశ్రయాలను నిర్మించబోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విమాన సర్వీసులు పెంచాలని ఎమిరేట్స్ ను రేవంత్ కోరారు.

# వియత్నాంలో ఘోర బోటు ప్రమాదం

**(మొదటిపేజీ తరువాయి)**

ఆంధ్రప్రదేశ్ నుంచి మొత్తం 33 మంది పర్యాటకులు వియత్నాం వెళ్లినట్టు తెలుస్తోంది. వీరిలో 19 మంది ప్రయాణిస్తున్న బోటు ప్రమాదానికి గురైంది. ఈ దురదృష్టకర ఘటనలో ముగ్గురు మరణించినట్టు తెలుస్తోంది. మిగిలిన 16 మందిని సహాయక బృందాలు సురక్షితంగా కాపాడాయి. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు వెంటనే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రమాదం నుంచి బయటపడిన వారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి కావాల్సిన సహాయాన్ని అందించాలని స్పష్టం చేశారు. వియత్నాంలోని భారత ఎంబసీ అధికారులు, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. కాగా, ఈ ప్రమాదంలో మరణించిన ముగ్గురు ఏపీ వాసులను గుర్తించారు. కడపకు చెందిన ముడియం శ్రీధర్, మచిలీపట్నంకు చెందిన గెల్లి జయశ్రీ, హిందూపురం వాసి నల్లపేట రవితేజ ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయారు.

# గోదావరి పుష్కరాలు- 2027 దేశానికే ఆదర్శం

**(మొదటిపేజీ తరువాయి)**

గత పుష్కరాల నిర్వహణలో ఉన్న అనుభవాన్ని సమర్థంగా వినియోగించి ఈసారి మరింత మెరుగైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. పుష్కరాల కోసం చేపట్టే పనులు తాత్కాలిక ఏర్పాట్లకే పరిమితం కాకుండా నగరానికి శాశ్వత ఆస్తులుగా నిలిచే విధంగా ఉండాలని స్పష్టం చేశారు. హైబ్రిడ్ అన్యుటీ (ుఎఎతీఱు౧ాఅఅబఱఎ) మోడల్ ద్వారా నిధులను సమీకరించి దీర్ఘకాలిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రూ.48 కోట్ల ఆర్ఎంసీ నిధులతో పాటు, ఎల్ఆర్ఎస్ ద్వారా మరో రూ.32 కోట్లు సమీకరించి, అదనంగా రూ.120 కోట్ల గ్రాంట్ పొందేలా చర్యలు చేపడుతున్నామని, తద్వారా సుమారు రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టే కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. టీడీఆర్ బాండ్లకు సంబంధించిన సమగ్ర వివరాలను వెంటనే సమర్పించాలని అధికారు లను ఆదేశించారు. అమృత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన పనులను వేగవంతం చేయాలని, అందుకు అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేయాలని మంత్రి నారాయణ సూచించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో జాతీయ రహదారులు, ప్రధాన రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ, మురుగునీటి పారుదల వ్యవస్థ, జంక్షన్‌ల ఆధునీకరణ, శానిటేషన్, విద్యుత్, తాగునీటి వంటి అన్ని అంశాలపై తాజా ప్రభుత్వ ఉత్తర్వులకు (+ూ) అనుగుణంగా సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, పుష్కరాల విజయవంతమైన నిర్వహణకు రాజమహేంద్రవరం నగరంతో పాటు కొవ్వూరు, నిడదవోలు, ధవళేశ్వరం, పరిసర ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి అవసరమన్నారు. ప్రతి వారం పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ జిల్లా పర్యటనకు రావడం వల్ల అభివృద్ధి పనులకు వేగం పెరగడంతో పాటు అదనపు నిధులు లభిస్తున్నాయని తెలిపారు. గతంలో ప్రకటించిన రూ.580 కోట్ల అభివృద్ధి నిధులతో పాటు తాజాగా మరో రూ.60 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం హర్షణీయమన్నారు. నిడదవోలు పరిధిలోని పెండ్యాల, ముక్కామల, తిపర్రు ఘాట్‌ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, కొవ్వూరు, నిడదవోలు పురపాలక సంఘాలకు తగిన నిధులు విడుదల చేయాలని కోరారు. అలాగే కొవ్వూరు-- రాజానగరం మండలం విజ్జేశ్వరం --నిడదవోలు వరకు 38 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేస్తే పర్యాటక, రవాణా పరంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

**మంత్రి దుర్గేష్ చలోక్తులు:**
పురపాలక శాఖ మంత్రి డా. పి. నారాయణ ప్రతి వారం జిల్లాలో పర్యటిస్తే మరిన్ని అభివృద్ధి నిధులు విడుదలయ్యే అవకాశం ఉంటుందని మంత్రి కందుల దుర్గేష్ చలోక్తిగా వ్యాఖ్యానించారు. గతంలో రూ.580 కోట్ల నిధులను ప్రకటించిన అనంతరం తాజాగా మరో రూ.60 కోట్ల విడుదలకు నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని పేర్కొంటూ, ఆయన తరచూ జిల్లాను సందర్శించి అభివృద్ధి పనులకు మరింత ఊతమివ్వాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, పుష్కరాల సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, శాశ్వత అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కేంద్రం నుంచి నిధులు విడుదల కి ముఖ్యమంత్రి ద్వారా లేఖ రాయాలని, ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి ద్వారా ఆయా నిధుల సేకరణ కోసం కృషి చేయడం జరుగుతుందనీ తెలియ చేసారు. శాసనసభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, పుణ్యక్షేత్రం రోడ్డు, గాడాల పుంత రోడ్డు, శ్రీరాంపురం రోడ్డు, పిడింగొయ్యి రోడ్డు అనే నాలుగు ప్రధాన రహదారుల విస్తరణకు సుమారు రూ.88 కోట్లు అవసరమని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. విద్యుత్ లో-వోల్టేజ్ సమస్య శాశ్వత పరిష్కారం కోసం కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు అవసరమన్నారు. అలాగే సాగునీటి శాఖ, ఆర్అండ్‌బీ శాఖల పనులు, మురుగునీటి పారుదల వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, జంక్షన్‌ల ఆధునీకరణ, శానిటేషన్ పనులను వేగవంతం చేయాలని కోరారు. ధవళేశ్వరం జనార్ధనస్వామి ఆలయం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. శాసనసభ్యుడు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, పుష్కరాలకు వచ్చే కోట్లాది మంది భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను సమయానికి పూర్తి చేసి రాజమహేంద్రవరాన్ని ఆదర్శ పుష్కర నగరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ కే. ఆదిత్య శర్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కానికి ప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉంది



అమరావతిసింధూరదర్శిని::రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం పూర్తి సానుకూలంగా ఉందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్ధసారధి,రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ లు స్పష్టం చేశారు.ఎపి సచివాలయంలో ఎపి జెఎసి అమరావతి ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో శనివారం ఇరువురు మంత్రుల నేతృత్వంలో సమావేశమై ఉద్యోగులకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రాధమికంగా చర్చించారు.ఈసమావేశం అనంతరం మంత్రులు ఇరువురు మీడియాతో మాట్లాడగా ముందుగా మంత్రి పార్ధసారధి మాట్లాడుతూ ఈసమావేశంలో రాష్ట్ర ఆర్ధిమంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ హాజరు కావాల్సి ఉండగా ముందస్తు కార్యక్రమాలు మూలంగా ఆయన రాలేకపోయారని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా సమస్యలను ప్రక్కన పెట్టడంతో ఈసమస్య వచ్చిందని పేర్కొన్నారు.ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మొత్తం 23 డిమాండ్లను ఇవ్వడం జరిగిందని వాటన్నిటినీ మంత్రులు ఇరువురం క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని ఉద్యోగుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి వర్యులు పూర్తి సానుకూలంగా ఉన్నారని అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన ప్రయత్నం చేస్తుందని స్పష్టం చేశారు.ఉద్యోగుల సమస్యలపై చర్చిచేందుకు ఈనెల 21వ తేదీన మరోసారి సచివాలయంలో అన్ని ఉద్యోగ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రులు ఇరువురూ ప్రకటించారు.ఈలోగా రాష్ట్ర ఆర్థికమంత్రి వర్యులతో కూడా ఉద్యోగ సంఘాల సమస్యలపై మరొక సారి చర్చిస్తామని వారి పేర్కొన్నారు.కావున ఉద్యోగులు వారి ఆందోళన కార్యక్రమాల కార్యాచరణను వాయిదా వేసుకోవాలని మంత్రులిరువురు ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు సూచించారు.

రాష్ట్ర రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలతో నిర్వహించిన సమావేశం పూర్తి సహృద్భావ వాతావరణంలో జరిగిందని ఉద్యోగుల సమస్యల పరిష్కరానికి ముఖ్యమంత్రి వర్యులు పూర్తి సానుకూలంగా ఉన్నారని పునరుద్ఘాటించారు.గత ప్రభుత్వం చేసిన నిర్వాకంతోనే నేడు ఉద్యోగులకు ఈపరిస్థితి వచ్చిందని ఉద్యోగ సంఘాలు ఇచ్చిన 23 డిమాండ్లను పరిశీలించామని వాటన్నిటినీ ఏవిధంగా పరిష్కరించాలనే దానిపై ఈనెల 21న మరో సారి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు.దానికంటే ముందు రాష్ట్ర ఆర్ధిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్ తో చర్చిస్తామన్నారు.అవసరమైతే 21వ తేదీ కంటే ముందుగానే ఈ సమావేశాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారే.అంతకు ముందు జరిగిన సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు,ఉద్యోగుల సంక్షేమం,సేవా సంబంధిత అంశాలు పెండింగ్‌లో ఉన్న డిమాండ్లపై అమరావతి జెఏసి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఇతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మంత్రుల బృందంతో విస్తృతంగా చర్చించారు.ఉద్యోగ సంఘాల నేతలు ప్రస్తావించిన ప్రతి అంశాన్ని మంత్రివర్యులు శ్రద్ధగా ఆలకించి వాటిని సానుకూల దృక్పథంతో పరిశీలించి ముఖ్యమంత్రి వర్యుల దృష్టికి తీసుకువెళ్ళి సానుకూలంగా పరిష్కారం అయ్యేలా చూస్తామని చెప్పారు.ప్రభుత్వం ఉద్యోగుల మధ్య పరస్పర సహకారం, సమన్వయం మరింత బలోపేతం అయ్యేలా నిరంతరం చర్చలు కొనసాగిస్తామని,ఉద్యోగుల సంక్షేమం మరియు సమర్ధవంతమైన పరిపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని మంత్రివర్యులు స్పష్టం చేశారు.

ఈసమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు,అసోసియేట్ చైర్మన్ టి.వి.ఫణిపెర్రాజు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, కోశాధికారి ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తిమ్మసర్తి నాగేశ్వరరావు, స్టేట్ కో-చైర్మన్లు పి.ఎస్.ఎస్. ఎన్.పి.శాస్త్రి,స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లాంగ్వేజ్ పండిట్స్ అసోసియేషన్ జి.శివానందరెడ్డి, క్లాస్ ఆజ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. మల్లేశ్వరరావు, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంసాని శ్రీనివాసరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.కిషోర్ కుమార్, ప్రచార కార్యదర్శి ఆర్.శ్రీనివాసరావు, హెడ్ మాస్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస రావు,ఉమెన్ కమిటీ రాష్ట్ర చైర్‌పర్సన్ శ్రీమతి పారే లక్ష్మి,రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీమతి పొన్నూరు విజయలక్ష్మి,ఉద్యమ కమిటీ నాలుగు జోన్ల చైర్మన్లు సత్తి నాగేశ్వరరెడ్డి, బత్తిన రామకృష్ణ, సి.హెచ్.సురేష్‌బాబు, రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకటరాజేష్, రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అధ్యక్షుడు సంపత్,స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల ఆర్లయ్య,ఉమెన్ కమిటీ రాష్ట్ర అసోసియట్ ఛైర్పర్సన్ సైకం శివకుమార్ రెడ్డి, కోశాధికారి వి.ఎస్.సాయి లక్ష్మి,కాపిటల్ యూనిట్ చైర్మన్ పి.రవి ప్రసాద్, ఉమెన్ కమిటీ ఛైర్పర్సన్ ఎన్.సీతా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కడపలో కరోనాకు అడ్డుకట్ట వేయండి

**(మొదటిపేజీ తరువాయి)**

చేయాలని ఆదేశించారు. స్థానికుల్లో కరోనా నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలు, ఆసుపత్రుల వద్ద మాస్క్ లు వాడకం తప్పనిసరి చేయాలన్నారు. జ్వరం, దగ్గు, ఇతర కోవిడ్ లక్షణాలున్న వారిని గుర్తించి ఐసోలేషన్ వార్డుకు తరలించాలన్నారు. కలెక్టర్ శ్రీధర్, డీఎంహెచ్ వో రవిబాబు మాట్లాడుతూ, ఎనిమిది కరోనా కేసులు మినహా కొత్తగా కేసులు నమోదు కాలేదన్నారు. ప్రస్తుత కరోనా వెరియంట్ వ్యాప్తిపై శాంపిళ్లను పూణే ల్యాబ్ కు పంపామన్నారు. ప్రస్తుతం నమోదైన కరోనా వేగవంతంగా వ్యాప్తి చెందుతుందా... నెమ్మదిగా సోకుతుందా..? అనేది ల్యాబ్ నుంచి వచ్చే రిపోర్టులో వెల్లడవుతుందన్నారు. ఇప్పటికే కరోనా కేసులు నమోదైన ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టామని, బ్లీచింగ్ వెదజల్లామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కరోనా నమోదైన కుటుంబాల్లో సభ్యులకు కూడా తక్షణమే పరీక్షలు నిర్వహించి, పాజిటివ్ నమోదయితే వారిని కూడా ఐసోలేషన్ వార్డుకు తరలించాలన్నారు. నెగిటివ్ వస్తే... కొద్ది రోజుల పాటు వారి ఇళ్లల్లోనే ఐసోలేషన్ లో ఉంచాలని తెలిపారు. మరో మరణం సంభవించకుండా, ప్రస్తుతం ఐసోలేషన్ వార్డులో ఉన్నవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మేరకు కోవిడ్-19 టీకాలు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ ను, డీఎంహెచ్ వో రవిబాబుకు మంత్రి సవిత ఫోన్లో స్పష్టంచేశారు.

**వియత్నాం బాధిత కటుంబానికి అండగా ఉంటాం**
వియత్నాం సందర్శనకు వెళ్లిన కడప వాసి, ఆ దేశంలో జరిగిన బోటు ప్రమాదంలో మృతి చెందడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆ దేశంలో జరిగిన బోటు ప్రమాదంలో ముడియం శ్రీధర్ సహా 15 మంది మృత్యువాతపడడం బాధాకరమన్నారు. సంతోషంగా ముగియాల్సిన విదేశీ టూర్ విషాదంగా ముగియడంపై ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని మంత్రి సవిత వ్యక్తంచేశారు. శ్రీధర్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఇప్పటికే విదేశాంగ అధికారులతో, ఢిల్లీ ఎపి భవన్ అధికారులతో మంత్రి నారా లోకేశ్ మాట్లాడారని తెలిపారు. ఏపీకి చెందిన టూరిస్ట్ లతో పాటు శ్రీధర్ మృతదేహాన్ని కూడా స్వస్థలానికి రప్పిస్తామన్నారు. ఎప్పటికప్పుడు వియత్నాం, ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులతో మాట్లాడుతున్నామని మంత్రి సవిత తెలిపారు.

# కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ ఏర్పాటు

### అదనపు ఏడవ జిల్లా జడ్జ్ వెంకట నాగ పవన్



గూడూరు( సింధూర దర్శిని) 11 జూలై నెల్లూరు జిల్లా ; రాజీమార్గమే రాజ మార్గమని కోర్టుల్లో కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి లోకాదాలత్తులు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సమయాన్ని డబ్బును ఆదా చేసుకోవాలని గూడూరు అదనపు ఏడవ జిల్లా జడ్జ్ వెంకట నాగ పవన్ సూచించారు.గూడూరు పట్టణంలోని కోర్టు హాల్లో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఏడవ అదనపు జిల్లా జడ్జి వెంకట నాగ పవన్ మరియు సబ్జెక్టులు పలు కేసులను కక్షిదారులతో మాట్లాడి పరిష్కరించారు. జడ్జ్ పవన్ మాట్లాడుతూ చిన్న చిన్న కారణాలతో కేసులు పెట్టుకుని సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బుని వృధా చేసుకుంటున్నారని కేసుల సత్వర పరిష్కారానికి లోకదాలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించడం వల్ల ఇరు వర్గాల వారు విజయం సాధించినట్లేనని దీన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ అదాలత్ లో సబ్ జడ్జ్ లు , లాయర్లు, కక్షిదారులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయిలో ఓటర్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

### ఆర్డీవో అరుణకుమారి



గూడూరు ( సింధూర దర్శిని) 11 జూలై నెల్లూరు జిల్లా ; గూడూరు అర్బన్ ప్రాంతంలో సర్ మందకోడిగా సాగుతుందని పీఎల్వోలు బిఎల్ఎలు సమన్వయంతో వేగవంతం చేయాలని ఈనెల 14వ తేదీ లోపు పూర్తి చేయాలని ఓటర్లందరూ అధికారులకు సహకరించాలని గూడూరు ఆర్డీవో అరుణకుమారి కోరారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సర్ పై బూత్ లెవెల్ అధికారులు మరియు పార్టీ బి ఎల్ ఎ లతో ఆర్డీవో అరుణకుమారి సమావేశం నిర్వహించారు. ఈనెల 14వ తేదీ లోపు పూర్తిస్థాయిలో ఓటరు వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని సూచించారు. ఆర్డీవో అరుణకుమారి మాట్లాడుతూ ఓటర్ వెరిఫికేషన్ కొనసాగుతుందని శనివారం ఆదివారం సెలవు దినం అయినా బి ఎల్ వో లు ఆయా సచివాలయాల్లో అందుబాటులో ఉంటారని ఓటర్లు వచ్చి ఫోటో ఆధార్ కార్డు అందించి వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు. దీని పై ఏమైనా అనుమానాలు ఉంటే సచివాలయాలలో ఉండే బిఎల్ఓ లతో సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునరావు , బి ఎల్ ఓ, బి ఎల్ ఏ లు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో భోజనాల పంపిణీ




గూడూరు ( సింధూర దర్శిని) 11 జూలై నెల్లూరు జిల్లా ; గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం నందు ప్రతినెల మెడనూరు సురేష్ రెడ్డి వారి సతీమణి శాంతి దాతృత్వంతో నిర్వహించే భోజనాల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు గడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ ద్వారా శాశ్వత కార్యక్రమాలలో ఒకటైన ఈ అన్నదాన కార్యక్రమాన్ని జీవితకాల కార్యక్రమం గా నిర్వహించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న మెడనూరు సురేష్ రెడ్డి వారి సతీమణి శాంతి అభినందనీయులని సమాజంలోని పేదల అవసరాలను గుర్తించి సహాయం చేయడంలో ఎప్పుడు ప్రగతి సేవా సంస్థ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు ప్రకటి సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు ,టీచర్ మామడూరు రాధయ్య, వాచ్ షాప్ రాము, రాజశేఖర్ రెడ్డి కుమార్ నాయుడు, శ్రీహరి, కృష్ణారెడ్డి పోతిరెడ్డి పెంచలయ్య నాగేంద్ర నిర్వహణ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్-తమిళనాడు అంతర్‌రాష్ట్ర జిల్లాస్థాయి కమిటీ సమావేశం

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



నెల్లూరు( సింధూర దర్శిని) 11 జూలై నెల్లూరు జిల్లా ; ఆంధ్రప్రదేశ్ తీరానికి 23 కిలోమీటర్ల పరిధిలోకి ఇతర రాష్ట్రాలకు చెందిన చేపల వేట బోట్లు ప్రవేశించడం చట్టవిరుద్ధమని, రాష్ట్ర మత్స్యకారుల జీవనోపాధి, సముద్ర జీవవైవిధ్యాన్ని పరిరక్షించేందుకు అక్రమంగా ప్రవేశించే బోట్లపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్– తమిళనాడు అంతర్‌రాష్ట్ర జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల, జిల్లా అటవీశాఖ అధికారి షేక్ మహబూబ్ బాషా, మెరైన్ మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు డా. పి. సురేష్, జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు పి. లక్ష్మణరావు, ప్రకాశం జిల్లా సంయుక్త సంచాలకులు చి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ చాంద్ బాషాతో పాటు మెరైన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

తమిళనాడు రాష్ట్రం నుంచి మత్స్యశాఖ, మత్స్య కారుల సంక్షేమ శాఖ డైరెక్టర్ డా. విజయకార్తికేయన్, చెన్నై జిల్లా కలెక్టర్ మాలతి హెలెన్, రాయపురం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పరమనాథం, స్టేట్ ఇంటెలిజెన్స్ వింగ్ డీఎస్పీ కరియప్పన్, అదనపు మత్స్యశాఖ డైరెక్టర్ నూర్‌జహాన్ బీవి, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఎలంగో సమావేశానికి హాజరయ్యారు.

తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మత్స్యకారుల సమస్యలు, సముద్ర జలాల్లో అక్రమ ప్రవేశాల వల్ల కలుగుతున్న నష్టం తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్, ఎస్పీ తమిళనాడు అధికారులకు వివరించారు.సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మీడియాతో మాట్లాడుతూ, గత మూడు నెలలుగా మన జిల్లా సరిహద్దు తీర ప్రాంతంలోని సముద్ర జలాల్లో అక్రమంగా చేపల వేట సాగిస్తున్న తమిళనాడు, పుదుచ్చేరికి చెందిన మత్స్యకారుల వల్ల మన రాష్ట్ర మత్స్యకారులకు కలుగుతున్న నష్టాన్ని తమిళనాడు అధికారులకు సమావేశంలో సవివరంగా వివరించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మే నెల నుంచి ప్రత్యేక సముద్ర గస్తీ ప్రారంభించిన అనంతరం అక్రమ ప్రవేశాలపై కఠిన నిఘా కొనసాగుతోందని పేర్కొన్నారు.

మత్స్యకారుల సమస్యలను నాలుగు విభాగాలుగా వర్గీకరించి తమిళనాడు ప్రతినిధులకు వివరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బోట్లు, తమిళనాడుకు చెందిన బోట్లు, తమిళనాడు బోట్లలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు, చిన్న అవుట్‌బోర్డ్, ఇన్‌బోర్డ్ ఇంజిన్ బోట్ల ద్వారా అక్రమంగా ప్రవేశించే వారి సమస్యలను విడివిడిగా వివరించామని, ముఖ్యంగా నాలుగో కేటగిరీ వల్లే అధిక సమస్యలు ఎదురవుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం అత్యధిక సమస్య పుదుచ్చేరి నుంచి వస్తోందని, అక్కడి నుంచి 640 హార్స్‌పవర్ సామర్థ్యం గల భారీ ట్రాలర్లు గుంపులుగా వచ్చి ఆంధ్రప్రదేశ్ జలాల్లో చేపల వేట నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ బోట్లు రాష్ట్ర మత్స్యకారుల వలలను ధ్వంసం చేయడంతో పాటు సముద్ర జీవవైవిధ్యానికి కూడా తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అక్రమ చేపల వేటకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు, జీపీఎస్ టైమ్‌స్టాంప్‌లు, బోట్ల వివరాలు వంటి సాంకేతిక ఆధారాలను సమావేశంలో తమిళనాడు ప్రతినిధులకు ప్రదర్శించినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే భారీ ట్రాలర్లు, నిషేధిత వలల వినియోగం వల్ల రక్షిత జాతికి చెందిన ఆలివ్ రిడ్లే తాబేళ్లు మృతి చెందుతున్న విషయాన్ని కూడా వివరించినట్లు చెప్పారు.ఈ ఆధారాలను పరిశీలించిన తమిళనాడు ప్రతినిధులు సమస్య తీవ్రతను, మన బాధను అర్థం చేసుకొని, తమ రాష్ట్రానికి చేరుకున్న వెంటనే చెన్నైలో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మత్స్యకారులకు అవగాహన కల్పించి, ఆంధ్రప్రదేశ్ జలాల్లోకి ప్రవేశించకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కలెక్టర్ వెల్లడించారు.

మన తీరం పరిధిలోని సముద్ర జలాల్లోకి అక్రమంగా ప్రవేశించిన తమిళనాడు, పుదుచ్చేరికి చెందిన సీజ్ చేసిన ఏడు బోట్లను విడుదల చేయాలని తమిళనాడు ప్రతినిధులు విజ్ఞప్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అయితే ప్రస్తుతానికి ఏ బోటును విడుదల చేసే ప్రసక్తే లేదని, తమిళనాడు అధికారులు తీసుకునే చర్యలను పరిశీలించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మాత్రమే బోట్ల విడుదలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రతి చేపల వేట బోటులో ట్రాన్స్‌పాండర్‌ను తప్పనిసరిగా అమర్చాలని, అది ఎల్లప్పుడూ ఆన్‌లో ఉండాలని సమావేశంలో సూచించినట్లు తెలిపారు. 23 కిలోమీటర్ల పరిధిలోకి ప్రవేశించే సమయంలో ట్రాన్స్‌పాండర్ ద్వారా హెచ్చరిక సందేశాలు అందే విధంగా వ్యవస్థ పనిచేస్తోందని వివరించారు.

జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో సముద్ర గస్తీ నిరంతరం కొనసాగుతోందని, భవిష్యత్తులో కూడా అక్రమంగా ఆంధ్రప్రదేశ్ జలాల్లోకి ప్రవేశించే ఏ బోటునైనా స్వాధీనం చేసుకుని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు తరలిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత రాష్ట్రాలు తమ మత్స్యకారులు నిబంధనలు పాటించేలా ఆచరణాత్మక చర్యలు తీసుకునే వరకు సీజ్ చేసిన బోట్లను విడుదల చేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.సమావేశానికి పుదుచ్చేరి అధికారులు హాజరు కాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన అధికారులు, సమావేశ నిర్ణయాలను తమిళనాడు ప్రభుత్వంతో పాటు పుదుచ్చేరి ప్రభుత్వానికి కూడా అన్ని ఆధారాలతో పంపించాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం

### జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్

### త్వరిత న్యాయం అందించడంలో లోక్ అదాలత్ కీలకం - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల




నెల్లూరు (సింధూర దర్శిని) 11 జూలై నెల్లూరు జిల్లా ; వివాదాలను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం ద్వారా సమయం, ధనం ఆదా కావడంతో పాటు త్వరితగతిన న్యాయం పొందవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ అన్నారు.శనివారం ఉదయం నగరంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఆయన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్, అదనపు ఎస్పీ సౌజన్య తదితరులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, న్యాయస్థానాలపై కేసుల భారం అధికంగా ఉండటంతో అనేక కేసుల పరిష్కారానికి ఎక్కువ సమయం పడుతోందన్నారు. దీనివల్ల కక్షిదారులు సమయం, ధనం కోల్పోవాల్సి వస్తోందని, ఈ పరిస్థితిని అధిగమించేందుకే “రాజీ మార్గమే రాజమార్గం” అనే భావనతో నేషనల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు పక్షాలు పరస్పర అంగీకారంతో రాజీకి వస్తే ఇద్దరికీ ప్రయోజనం చేకూరడంతో పాటు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థకు ఇళ్ల పన్ను, వ్యాపార పన్ను, నీటి పన్ను తదితరాల రూపంలో సుమారు రూ.100 కోట్ల బకాయిలు ఉన్నాయని పేర్కొన్న ఆయన, ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించినప్పుడే ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు అభివృద్ధి పనులు, ప్రజా సేవలను సమర్థవంతంగా అందించగలవని చెప్పారు. నేషనల్ లోక్ అదాలత్‌కు ముందు పంపిన నోటీసులకు స్పందించి శుక్రవారం సాయంత్రానికే సుమారు రూ.1 కోటి పన్నుల బకాయిలు వసూలయ్యాయని వెల్లడించారు. మిగిలిన బకాయిదారులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానం ప్రపంచవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతోందని, భారతదేశంలో కూడా ప్రజలు దీనిని ఎక్కువగా వినియోగించుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నప్పటికీ, కుటుంబ, ఆస్తి, సివిల్ వివాదాల పరిష్కారం న్యాయవ్యవస్థ ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. అలాంటి వివాదాలకు లోక్ అదాలత్ అత్యంత సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందన్నారు. రెండు పక్షాలు అంగీకారంతో ముందుకు వస్తే న్యాయస్థానం చట్టబద్ధత కల్పించి శాశ్వత పరిష్కారం అందిస్తుందని, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, చిన్న వివాదాలు కూడా లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమైతే పోలీసు శాఖ, న్యాయస్థానాలపై ఉన్న పెండింగ్ కేసుల భారం తగ్గి కీలకమైన కేసులపై అధికారులు మరింత దృష్టి సారించే అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు.

మోటారు ప్రమాద పరిహార కేసులు, బ్యాంకుల వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కేసులు, బీఎస్ఎన్ఎల్, మున్సిపల్ పన్నుల బకాయిలు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఇతర రాజీకి వీలున్న కేసులను లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి సహకరించిన జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ, నగరపాలక సంస్థ, బ్యాంకులు, వివిధ ప్రభుత్వ శాఖలు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయాధికారులు, బ్యాంకుల ప్రతినిధులు, ప్రభుత్వ శాఖల అధికారులు, న్యాయవాదులు, లోక్ అదాలత్, బార్ అసోసియేషన్ సభ్యులు, పెద్ద సంఖ్యలో కక్షిదారులు పాల్గొన్నారు.

# వీబీ-జీ రామ్ -జీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలి

**గ్రామీణ ఉపాధికి మరింత భరోసా.. 125 రోజుల పని - వీబీ-జీ రామ్ -జీ పై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన**

**కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఇషా సింగ్ - తిరుపతి జిల్లాలో రూ.175 కోట్లతో 4,627 పనులు చేపట్టాం**

**జూలై 1 నుంచి ఇప్పటివరకు తిరుపతి జిల్లాలో 986 పనులు ప్రారంభం - డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.సి. మద్దిలేటి**



తిరుపతి( సింధూర దర్శిని) 11 జూలై తిరుపతి జిల్లా ; వీబీ-జీ రామ్ -జీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఇషా సింగ్ పేర్కొన్నారు. శనివారం ఉదయం గ్రామీణ కుటుంబాలకు ఉపాధి, జీవనోపాధి అవకాశాలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో అమలు చేస్తున్న వికసిత్ భారత్--గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) కార్యక్రమంపై తిరుపతి డ్వామా కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సు లో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ తో కలిసి కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఇషా సింగ్ మాట్లాడుతూ..వీబీ-జీ రామ్ (జీ) కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.వీబీ-జీ రామ్ (జీ) కార్యక్రమ లక్ష్యాలు, అమలు విధానం, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు, సిబ్బందికి ఆమె అవగాహన కల్పించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.సి. మద్దిలేటి మాట్లాడుతూ కంటే మెరుగైన విధానాలతో వీబీ-జీ రామ్ (జీ) కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు వివరించారు. ఒక కుటుంబానికి ఉపాధి కల్పించే పని దినాలను 100 నుంచి 125 రోజులకు పెంచడంతో పాటు, చేపట్టే పనులను నాలుగు కేటగిరీలుగా విభజించినట్లు తెలిపారు. వ్యవసాయ పంటల సీజన్‌లో కూలీల కొరత తలెత్తకుండా ఏటా 60 రోజుల పాటు వీబీ-జీ రామ్ (జీ) పనులకు విరామం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రోజువారీ కూలీని రూ.307 నుంచి రూ.312కు పెంచినట్లు వెల్లడించారు.తిరుపతి జిల్లాలో ప్రస్తుతం రూ.175 కోట్ల అంచనా వ్యయంతో 4,627 పనులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. మరో రూ.113 కోట్ల అంచనా వ్యయంతో 5,066 పనులు మంజూరు దశలో ఉన్నట్లు వివరించారు. జిల్లాలో 2.39 లక్షల జాబ్ కార్డులు ఉండగా, 3.12 లక్షల మంది క్రియాశీల వేతన ఉపాధి కోరేవారు ఉన్నట్లు పేర్కొన్నారు.వేతనాలను 100 శాతం సకాలంలో చెల్లిస్తున్నామని, ఈ-కేవైసీ ప్రక్రియ 91.99 శాతం పూర్తయిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఇషా సింగ్ కు అధికారులు వివరించారు. జూన్ 2026కు సంబంధించి మూడు వారాల వేతన చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నట్లు వారు తెలిపారు.వీబీ-జీ రామ్ (జీ) కార్యక్రమం కింద జూలై 1 నుంచి ఇప్పటివరకు తిరుపతి జిల్లాలో 986 పనులు ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు. రోజువారీ హాజరు క్రమంగా పెరుగుతోందని, జూలై 1న 13,709 మంది హాజరు నమోదు కాగా, జూలై 10 నాటికి 46,547 మంది హాజరు నమోదైనట్లు తెలిపారు. జూలై 8న అత్యధికంగా 47,288 మంది హాజరు నమోదైందని పేర్కొన్నారు.అలాగే జూలై 1 నుంచి 6వ తేదీ వరకు తొలి వారంలోనే 94 వేల పని దినాలు కల్పించినట్లు అధికారులు వివరించారు.కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాతో పాటు పోస్టర్లు, కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు, పని ప్రదేశాల్లో నిర్వహించే వారపు రోజ్‌గార్ దివస్ కార్యక్రమాల ద్వారా కూడా ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో సెక్షన్ ఆఫీసర్ శ్రీమతి ఆశా వహానే, అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు, జూనియర్ ఇంజినీర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ





**డి ఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్**

తిరుపతి ( సింధూర దర్శిని) 11 జూలై తిరుపతి జిల్లా ; ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక డీఎంహెచ్వో కార్యాలయం నుండి ఎస్వీ మెడికల్ కాలేజ్ మీదుగా మెటర్నిటీ హాస్పిటల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడమైనది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఇచ్చిన నినాదం "పిల్లల మధ్య ఎడం- ఆరోగ్యకరమైన, ఆనందకరమైన కుటుంబానికి ఆధారం". ఆరోగ్యవంతమైన తల్లి, ఆరోగ్యవంతమైన శిశువు, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి పిల్లల మధ్య ఎడం అత్యంత అవసరమని,పిల్లల మధ్య సరైన ఎడం పాటించడం వల్ల తల్లి బిడ్డల ఆరోగ్యంతో పాటు , తక్కువ బరువుతో జననాలు,అకాల ప్రసవాలు ,మాతా శిశు మరణాలు సంభవించకుండా నివారించవచ్చునని తెలిపారు. ఈనెల 11వ తారీఖు నుండి 18 వ తారీకు వరకు జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి, తల్లి బిడ్డల ఆరోగ్యాన్ని గురించి విస్తృత ప్రచారం చేస్తారని, అర్హులైన వారికి తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు ప్రోత్సహిస్తారని,దంపతులు కుటుంబ నియంత్రణ పద్ధతులపై సరియైన అవగాహన కలిగి అవసరానికి అనుగుణంగా వాటిని వినియోగించాలని,ఆరోగ్య కార్యకర్తల సలహాతో కుటుంబ ప్రణాళిక రూపొందించుకోవాలని కోరారు. ర్యాలీ అనంతరం ఎస్వీ మెడికల్ కాలేజ్ వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, డి ఐ ఓ డాక్టర్ శాంతకుమారి,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి,డాక్టర్ రెడ్డి ప్రసాద్,డాక్టర్ రూప్ కుమార్, డాక్టర్ తులసీదాస్ ,స్టాటిస్టికల్ ఆఫీసర్ నాగేంద్ర కుమార్,డిప్యూటీ డెమో బలరామరాజు,డి ఎం హెచ్ వో కార్యాలయ సిబ్బంది, పద్మావతి నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు,సెట్విన్ సంస్థ మేనేజర్ మోహన్ కుమార్ మరియు సిబ్బంది, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి సమష్టి కృషి

**జిల్లా నూతన కార్యవర్గానికి నియామక పత్రాలు - ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్‌గా శ్రికాకొలను లక్ష్మీనారాయణ గుప్తా**

తెనాలి ( సింధూర దర్శిని) : ఆర్యవైశ్య సంఘాన్ని సేవా, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో మరింత బలోపేతం చేయడమే నూతన కార్యవర్గ లక్ష్యమని గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చుండూరు ఉమామహేశ్వర రావు అన్నారు. స్థానిక బోస్‌రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం గీతా మందిరంలో నిర్వహించిన సమావేశంలో 2026-2028 సంవత్స రాల నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తెనాలికి చెందిన శ్రికా కొలను లక్ష్మీనారాయణ గుప్తాను ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్‌గా నియమించి బాధ్యతలు అప్పగించారు. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడలో ఆర్యవైశ్య మహాసభకు సొంత భవన నిర్మాణం, సభ్యుల సంక్షేమ కార్యక్రమాల విస్తరణ, యువతను సంఘ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, ఆర్యవైశ్య సమాజ ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రగతికి నూతన కార్యవర్గం కృషి చేయాలని పిలుపునిచ్చారు.



నూతన బాధ్యతలు స్వీకరించిన శ్రికాకొలను లక్ష్మీనారాయణ గుప్తా మాట్లా డుతూ సంఘం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టు కుంటూ ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో పెండ్యాల సుబ్బారావు, కొత్త రామారావు, బీటీవీఎస్ నారాయణ, అచ్యుత సాంబశివరావు, మువ్వల శ్రీనివాసరావు, సాయి, మాజేటి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల కుటుంబాలకు అన్నదానం



గూడూరు( సింధూర దర్శిని) 11 జూలై నెల్లూరు జిల్లా ; గూడూరు కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం గూడూరు చిల్లకూరు మండలంలో ఎస్టి శారద నగర్ కాలనీ లో ఉన్న నిరుపేదలకు వృద్ధులకు చిన్న పిల్లలకు చిల్లకూరులో ఉన్న,అమృత విలాస్, అధినేత, సుద్ద రాసి పెంచలయ్య, మాధవి దంపతులు సహకారంతో, ప్రతి నెల రెండో శనివారం, అన్నదానం నిరంతరాయంగా కొనసాగిస్తున్న కార్యక్రమంలో భాగంగా మానవసేవే మాధవ సేవగా అనే లక్ష్యంతోనే 100 మంది నిరుపేద కుటుంబాలు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కటకం శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు అత్తి మంజరి గోపాల్, పర్వతాల రమేష్ , పేయ్యల రమణయ్య,పిరిమేటి చెంచయ్య, కోడి శివ, బండి శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ నిబద్ధతతో విధులు నిర్వహించాలి

**మున్సిపల్ కమిషనర్ వై ఓ. నందన్**



నెల్లూరు( సింధూర దర్శిని) 11 జూలై నెల్లూరు జిల్లా ; నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక బి.సి.కె.సి కళ్యాణ మండపం నాగుల పట్ట స్ట్రీట్, బాలాజీ నగర్ కాంతమ్మ ఆశ్రమం, ఇసుకడొంక సచివాలయాల పరిధిలోని ప్రాంతాలలో జరుగుతున్న ఎస్.ఐ.ఆర్ కార్యక్రమ పురోగతిని సూపర్వైజర్ లు, బూత్ లెవెల్ అధికారులతో శనివారం సమీక్షించారు.సచివాలయాల పరిధిలోని పోలింగ్ స్టేషన్ లలో ఎస్.ఐ.ఆర్ నమోదు శాతం పరిశీలించి, సంబంధిత బి.ఎల్.ఓ లతో మాట్లాడి ఓటర్ల నమోదు, డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎదురవుతున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.నిర్దేశించిన సమయంలోపు తప్పనిసరిగా 100% ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యేలా ప్రతి ఒక్కరు నిబద్ధతతో విధులు నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు.డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సమగ్ర ఓటర్ జాబితాలో స్థానం కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన వివిధ అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కార్తీక్, కృష్ణం రాజు, శ్రవణ్ కుమార్, సందీప్, వరప్రసాద్, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు



గూడూరు ( సింధూర దర్శిని) 11 జూలై నెల్లూరు జిల్లా; చిల్లకూరు మండల పరిధిలోని కలవకొండ క్షేత్రంలో వెలసియున్న శ్రీ లక్ష్మీనర సింహస్వామి అమ్మవార్లకు శనివారం ఉదయం అభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. అనంతరం స్వామి అమ్మవార్లను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయం త్రం స్వామి అమ్మవార్లకు పల్లకి సేవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీమతి గంగినేని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ ఇళ్ళ రవి

వినుకొండ ( సింధూర దర్శిని) పట్టణంలోని శ్రీమతి గంగినేని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఇళ్ళ రవి శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు సాధారణ బదిలీలల్లో భాగంగా ప్రస్తుత ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీనివాస్ రావు తణుకు డిగ్రీ కళాశాలకు బదిలీ కాగా మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ ఇళ్ల రవి నేడు బదిలీపై ఇక్కడకు వచ్చారు ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది నూతన ప్రిన్సిపాల్ ను అభినందించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సమిష్టి కృషితో కళాశాల అభివృద్ధికి తోడ్పడుతానని ఈ సందర్భంగా తెలిపారు.

# సత్తెనపల్లి జాతీయ లోక్ అదాలత్‌లకు విశేష స్పందన

సత్తెనపల్లు జూలై 11 సింధూరదర్శిని: దేశవ్యాప్తంగా శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా పల్నాడు జిల్లా సత్తెనపల్లి న్యాయస్థాన పరిధిలో విశేష స్పందన లభించింది. సత్తెనపల్లి న్యాయస్థానంలోని నాలుగు కోర్టుల్లో నాలుగు ప్రత్యేక బెంచ్లుగా లోక్ అదాలత్ నిర్వహించి పలు సివిల్, బ్యాంకు సంబంధిత కేసులను రాజీమార్గంలో పరిష్కరించారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వి. విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, " రాజీ మార్గమే రాజమార్గం", "లోక్ అదాలత్లో ఇచ్చే అవార్డు అంతిమ తీర్పుతో సమానం" అని పేర్కొన్నారు. ప్రజలు లోక్ అదాలత్ అవకాశాన్ని వినియోగించుకుని సుదీర్ఘ న్యాయపోరాటాలకు బదులుగా పరస్పర అంగీకారంతో వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు.



జాతీయ లోక్ అదాలత్ నిర్వహణను పరిశీలించేందుకు వచ్చిన జిల్లా న్యాయమూర్తులు సత్తెనపల్లి న్యాయస్థానం లోని న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ పనితీరును అభినందించారు. అత్యధిక కేసులను పరిష్కరిస్తూ పలుమార్లు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. లోక్ అదాలత్లో మొదటి బెంచ్ కు న్యాయమూర్తిగా వి. విజయ్ కుమార్ రెడ్డి, సభ్యునిగా బి. ఎల్. కోటేశ్వరరావు, రెండో బెంచ్ కు న్యాయమూర్తిగా థౌషిద్ హుస్సేన్, సభ్యునిగా కె. లక్ష్మణ్, మూడో బెంచ్ కు న్యాయమూర్తిగా పి. ప్రియదర్శిని, సభ్యునిగా పి. హరి మణికంఠ, నాలుగో బెంచ్ కు న్యాయమూర్తిగా జె. సుజిన్ కుమార్, సభ్యునిగా గంటా వెంకట శివ వ్యవహరించారు. ఈ లోక్ అదాలత్లో ముఖ్యంగా బ్యాంకు రుణాలకు సంబంధించిన కేసుల పరిష్కారంలో విశేష పురోగతి నమోదైంది. ఎస్బీఐ గుంటూరు జిల్లా రీజినల్ మేనేజర్ కిషోర్ కుమార్ స్వయంగా హాజరై కేసుల పరిష్కార ప్రక్రియలో పాల్గొన్నారు. ఒక కేసులో సుమారు రూ.16 లక్షల బకాయిని రాజీ ద్వారా రూ.5 లక్షలకు పరిష్కరించి, ఆ మొత్తాన్ని డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో స్వీకరించి కేసును ముగించడం విశేషంగా నిలి.చింది. ఇదే తరహాలో పలు బ్యాంకులు రాజీ పరిష్కారానికి సహకరించి కేసుల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాయి. **జాతీయ లోక్ అదాలత్ ద్వారా తక్కువ సమయంలో, తక్కువ వ్యయంతో వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని న్యాయాధికారులు పేర్కొన్నారు.** తదనంతరం జరిగిన జాతీయ లోక్ అదాలత్ నందు సివిల్ కేసులు-14, అమలు దరఖాస్తు కేసులు- 22, క్రిమినల్ కేసులు ఐ.పి.సి-24, క్రిమినల్ ఎక్సైజ్ కేసులు-40, చెక్ బౌన్స్ కేసులు-22, ఇతర క్రిమినల్ కేసులు-311, మనోవర్తి కేసులు-4, గృహహింస కేసులు-1, ప్రిలిటిగేషన్ కేసులలో మనీ రికవరీ కేసు-1 మొత్తం 439 కేసులు పరిష్కరించారు. పరిష్కారం క్రింద మొత్తం రు.1,30,34,331:00 లు కక్షిదారులకు ఇప్పించడమైనది. ఈ కార్యక్రమమును విజయవంతం చేసిన న్యాయవాదులకు, పోలీసు వారికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధికారులకు, శ్రీరామ్ చిట్స్, కపిల్ చిట్స్ మరియు కక్షిదారులకు న్యాయమూర్తి శ్రీమతి టి.ప్రవల్లిక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వ్యాస మహర్షి పురస్కారానికి సత్తెనపల్లి మండల విద్యాశాఖాధికారి అనంతవరం శ్రీనివాసరావు ఎంపిక



సత్తెనపల్లి జులై 11 సింధూరదర్శిని: హిందూ ఉపాధ్యాయ సమితి ప్రతి సంవత్సరం ప్రకటించే రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ వ్యాస మహర్షి పురస్కారానికి పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండల విద్యాశాఖాధికారి అనంత వరం శ్రీనివాసరావు ఎంపికైనట్టు హిందూ ఉపాధ్యాయ సమితి జాతీయ అధ్యక్షుడు డేగల మహేష్ తెలిపారు. జాతీయవాద ఉత్తమ ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయి వ్యాస మహర్షి పురస్కారాలు, హిందూ వీరులకు హైందవ శ్రేష్ఠ పురస్కారాల ప్రధానోత్సవం జూలై 26న రాజమహేంద్రవరంలో జరుగుతుందన్నారు. ఆ కార్య క్రమంలో అనంతవరం శ్రీనివాసరావు కి పురస్కారం అందించనున్నట్టు తెలిపారు. ఈసందర్భంగా ఎస్టీయూ పల్నాడుజిల్లా సీపీఎస్ కన్వీనర్ జెల్ది విజయప్రసాద్, ఎస్టీయూ పల్నాడుజిల్లా అసోసియేట్ అధ్యక్షులు వల్లూరి నాగరాజు, కార్యదర్శి తురకా రాజు, సత్తెనపల్లి మండల ఎస్టీయూ గౌరవ అధ్యక్షులు మోదుగుల అప్పారావు, మండల సీపీఎస్ కన్వీనర్ జి.తులసీదాస్ తదితరులు అభినందనలు తెలియచేశారు.

## గుండెపోటు బాధ్యులకుటెనెక్ట్ ప్లస్ ఇంజక్షన్లు వరం

### సూపర్నెండెంట్ డాక్టర్ కే పి చారి



మాచర్ల, సింధూరదర్శిని: స్థానికప్రభుత్వ వైద్యశాలలో హృద్రోగుల కోసం నిల్వ ఉంచిన టెనెక్ట్ ప్లస్ ఇంజక్షన్లు ఇరువురి ప్రాణాలను కాపాడాయని మాచర్లప్రభుత్వ వైద్యశాల సూపర్నెండెంట్ డాక్టర్ కెపి చారి తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ గురువారం రాత్రి మాచర్ల పట్టణానికి చెందిన ఇద్దరు పేషెంట్లు జి వెంకట్ రెడ్డి, బట్టు కృష్ణలు గుండెపోటుతో అత్యవసర విభాగానికి వచ్చారని, డ్యూటీ డాక్టరు పరీక్షలు నిర్వహించి పరిస్థితి క్రిటికల్ గా ఉండడంతో ప్రభుత్వ వైద్యశాలలో అత్యవసర వైద్యం కోసం నిలువ ఉంచిన రూ 40000. విలువ కలిగినటెనెక్ట్ ప్లస్ ఇంజక్షన్లను ఇచ్చి వారిని మెరుగైన వైద్యం కోసం గుంటూరు పంపించడం జరిగింది అన్నారు. వారు క్షేమంగా అక్కడికి చేరుకోవటం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సపొందడం జరుగుతుందని తెలిపారు. గుండెపోటు వచ్చినవారు గోల్డెన్ అవర్ లో ప్రభుత్వాసుపత్రికి రావడం వలన వెంటనే వారికి ఆ ఇంజక్షన్ అందడం వల్ల ప్రమాదం తప్పిందని తెలిపారు. ప్రభుత్వం చాలా ఖరీదైన ఇంజక్షన్లను గుండెపోటు బాధితుల కోసం నిల్వ ఉంచటం వలన ప్రాణాలుకాపాడబడు తున్నా యన్నారు. ఎవరైనా ఈ సమస్యతో బాధపడుతుంటే ప్రభుత్వాసుపత్రికి సరైన సమయంలో వెళ్లాల్సిందిగా సూచనలు చేయాలని కే పి చారి కోరారు.

## లోక్ అదాలత్‌లో 57 సివిల్ కేసులు పరిష్కారం



వినుకొండ సింధూరదర్శిని: కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 57 సివిల్ కేసులను పరిష్కరించి రెండు కోట్ల ఒక లక్షా ఇరవై ఆరు వేల రూపాయలు మరియు 280 క్రిమినల్ కేసులను పరిష్కరించి ఇరవై ఒక్క లక్షల తొంభై ఐదు వేల రూపాయలు, మొత్తంగా 337 కేసులను పరిష్కరించి రెండు కోట్ల ఇరవై మూడు లక్షల ఇరవైఒక్క వేల రూపాయలను బాధితులకు అందచేసినట్లు న్యాయమూర్తి మిస్. యం. మహతి తెలిపారు. పరిష్కరించిన కేసులలో 28 ప్రనోటు కేసులు, 21 బ్యాంకు లోన్ కేసులు, 16 ఎగ్జిక్యూటివ్ పిటిషన్ కేసులు, ఒకటి మార్టేజ్ , ఒకటి పెర్మనెంట్ ఇంజక్షన్, 34 అజూఎ/ఎఅం, 35 ఎక్సైజ్, 13 చెక్ బౌన్స్, 3 మెయింటెన్స్ మరియు 195 పట్టి కేసులు ఉన్నట్లు న్యాయమూర్తి గారు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన న్యాయవాదులకు, పోలీసు సిబ్బందికి, కోర్టు సిబ్బందికి న్యాయమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ మద్యం కేసులు ఉక్కుపాదం

### ఎక్సైస్ సీఐ పి విజయ్ కుమార్ వెల్లడి

సత్తెనపల్లి జులై 11సింధూరదర్శిని: సత్తెనపల్లి లో ఎక్సైజ్ శాఖ అక్రమ మద్యం విక్రయాలపై ఉక్కు పాదం మోపుతుంది అక్టోబర్ 1 2024 నుంచి జూలై 10 2026 వరకు 123 మద్యం అక్రమ కేసులను నమోదు చేసి నది. 295.3 మీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.విజయ్ కుమార్ శనివారం తెలిపినారు అలాగే 105 బహిరంగ మద్యపాన కేసులను నమోదు చేసినారు అక్రమ మద్యపానం గంజాయి బహిరంగ. మద్యపానానికి ప్రజలు దూరంగా ఉండాలని ఆయన హెచ్చరించారు .

## చేపల సాగుకు -చికెన్ వ్యర్థాలు ప్రజల ఆరోగ్యానికి ముప్పు





ముప్పాళ్ల, జులై 11సింధూరదర్శిని:: తొండపి గ్రామ శివారులోని శివాలయం చెరువులో, కైకలూరుకు చెందిన నతాని యేలు అను అతను, చేపలు సాగు చేస్తూ, వాటికి ఆహారంగా హైదరాబాదు పరిసర ప్రాంతాల నుండి చికెన్ వేస్ట్ ను వినుకొండకు చెందిన రాజేష్ అనే వ్యక్తి టాటా ఇంట్రా వాహనం ద్వారా వారానికి ఒక లోడ్ తెప్పించి వేయడం జరుగుతోంది. అలా వేయడం వలన , ఈ వ్యర్థాల ద్వారా ఈ-కొలి బ్యాక్టీరియా చేపలకు చేరి , వాటి నుండి వాటిని తిన్న మనుషులకు రకరకాల వ్యాధులను కలగజేస్తాయి..అని ముప్పాళ్ల మండల గ్రామ ప్రజలు చాలా అప్రమతంగా ఉండాలని, పోలీస్ శాఖ వారు ఈ చేపల వ్యర్థాలు చెరువు వద్దకు వచ్చాయి అనే ఇన్ఫర్మేషన్తో, చెరువు వద్దకు చేరుకొని, ఆ వాహనాన్ని సీజ్ చేసి, కేసు నమోదు చేయడం జరిగింది.

## ఎన్యూమరేషన్ ఫారాలు నింపి వెంటనే బిఎల్ఓలు ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ల్లో అందించాలి

గుంటూరు సింధూరదర్శిని: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు మరో 3 రోజులే గడువు ఉన్నందున, ఎన్యూమరేషన్ ఫారాలు నింపి వెంటనే బిఎల్ఓలు లేదా వార్డ్ ల వారీ ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల్లో అందించాలని, లేకుంటే ఈ నెల 21న విడుదలయ్యే ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు ఉండకపోవచ్చని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ, నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ కోరారు. శనివారం రైల్ పేట, వసంతరాయపురం, నగరంపాలెం ప్రాంతాల్లోని పలు పోలింగ్ కేంద్రాల పరిధిలో హెల్ప్ డెస్క్ ల్లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమ విజయవంతానికి వార్డ్ ల వారీగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 79, పశ్చిమ నియోజకవర్గంలో 80 హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి, సెలవు రోజుల్లో కూడా విధుల్లో ఉండేలా సిబ్బందిని కేటాయించామన్నారు. అలాగే ఒక్కో నియోజకవర్గానికి 14 ఆటోల ద్వారా మైక్ ప్రచారం చేస్తున్నామన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకున్న ఓటర్లు తమకు అందుబాటులో ఉన్న వివరాలు నింపి తక్షణం బిఎల్ఓలు లేదా సమీప పోలింగ్ కేంద్రాలు లేదా వార్డ్ ల్లో విస్తృతంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల్లో అందించాలని కోరారు. సర్ కి ఈ నెల 14 వరకు గడువు ఉన్నప్పటికీ చివరి సమయంలో డిజిటైజ్ చేయడానికి సర్వర్ సమస్య తలెత్తే అవకాశం ఉందని, డిజిటైజ్ చేయకుంటే ఈ నెల 21న వచ్చే ముసాయిదా జాబితాలో ఓటు ఉండకపోవచ్చని తెలిపారు. స్థానికంగా అందుబాటులో లేని వారు కేంద్ర ఎన్నికల సంఘం వెబ్సైట్ https://voters.eci.gov.in/ ద్వారా కూడా ఎన్యూమరేషన్ ఫారాన్ని ఆన్‌లైన్‌లో పూరించి సమర్పించవచ్చని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల బిఎల్ఏలు కూడా ఎన్యూమరేషన్ ఫారాలు నింపి, బిఎల్ఓలకు ఇచ్చేందుకు ఓటర్లకు సహకరించాలని సూచించారు. ఇప్పటికే బిఎల్ఓలు, సహాయక సిబ్బంది, సూపర్వైజరీ అధికారులు ఈ 3 రోజులు పూర్తి స్తాయిలో విధుల్లో ఉంటారని, ఏఈఆర్ఓలు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. ఎన్నికల విధులు అత్యంత ప్రాధాన్యతతో కూడినవని, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యటనలో సూపర్వైజరీ అధికారులు హనీఫ్, కాశయ్య, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## "న్యా వెరా" మహిళల ఐక్యత - భద్రత - సాధికారత న్యాయ అవగాహనా సదస్సులో గొట్టిపాటి లక్ష్మీ

దర్శి సింధూరదర్శిని:శనివారం దర్శి పట్టణం, కురిచేడు రోడ్ లోని షైదా మౌలా లా కాలేజ్ వారు ఏర్పాటు చేసిన "న్యా వెరా" మహిళల ఐక్యత - భద్రత - సాధికారత న్యాయ అవగాహనా సదస్సు కార్యక్రమం లో పాల్గొని ప్రసంగించిన దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఐతీ. లక్ష్మీ తో పాటు పాటు కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ అల్లాబక్షు దర్శి జి. ఏడుకొండలు , దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.ఈసందర్భంగా ఐతీ. గొట్టిపాటి లక్ష్మీ




మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలు, ఆర్థికాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానంపై, సైబర్ భద్రత పై ఈ సదస్సు లో అవగాహన కల్పించిన ఐతీ గొట్టిపాటి లక్ష్మీ.మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, మరియు రక్షణ చట్టాలు ఐపీసీ సెక్షన్లు, పోక్సో చట్టం అవగాహన కలిగిఉండాలన్నారు.మహిళలు విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో, ఉద్యోగం మనం ఆర్థికంగా నిలబడితేనే మన మాటకు విలువ ఉంటుంది అన్నారు. అదేవిధంగా మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులు లేదా నేరాలకు గురైన వెంటనే పోలీసులను సంప్ర దించాలని, చట్టాలపై అవగాహనపెంపొందించుకుని తమ హక్కులను వినియోగించుకోవాలని సూచించారు.

# కేరళలో అనస్థీషియా వికటించి 18 నెలల బాలుడి మృతి

కేరళలోని కన్నూర్‌లో విషాదం

పెదవికి కుట్లు వేసేందుకు ఇచ్చిన

అనస్థీషియా వికటించి మృతి

వైద్యురాలి నిర్లక్ష్యం వల్లే బాబు చనిపోయాడని

కుటుంబ సభ్యుల ఆరోపణ

ఫిర్యాదు మేరకు అనస్థటిస్ట్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు

ఎలాంటి పొరపాటు లేదని, గుండెపోటు వల్లే మరణించాడని

ఆసుపత్రి ప్రకటన




కేరళలోని కన్నూర్‌లో తీవ్ర విషాద చోటుచేసుకుంది. పెదవికి అయిన చిన్న గాయానికి కుట్లు వేసే క్రమంలో ఇచ్చిన అనస్థీషియా (మత్తుమందు) వికటించి 18 నెలల బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ కుమారుడు మరణించాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తుండగా, పోలీసులు సంబంధిత అనస్థటిస్ట్‌పై కేసు నమోదు చేశారు. కన్నూర్ జిల్లాకు చెందిన సూరజ్, విజిత దంపతుల ఏకైక కుమారుడు దేవాన్ష్ శౌర్య (18 నెలలు) జూలై 5న ఇంట్లో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కింద పడటంతో పెదవికి గాయమైంది. చికిత్స నిమిత్తం తల్లిదండ్రులు బాబును పయ్యన్నూర్‌లోని బేబీ మెమోరియల్ ఆసుపత్రికి తరలించారు. గాయానికి కుట్లు వేయాల్సి ఉంటుందని, అందుకు అనస్థీషియా ఇవ్వాలని వైద్యులు సూచించారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, అనస్థీషియా ఇచ్చిన కొద్దిసేపటికే బాబు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం అదే యాజమాన్యానికి చెందిన కన్నూర్ బ్రాంచ్‌కు బాలుడిని తరలించారు. అక్కడ ఐదు రోజుల పాటు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ జూలై 10 రాత్రి బాలుడు మృతి చెందాడు. వైద్యుల నిర్లక్ష్యం వల్ల అధిక మోతాదులో మత్తుమందు ఇవ్వడంతోనే తమ బిడ్డ మెదడు దెబ్బతిని చనిపోయాడని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై బంధువు కె. రాజీవన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పయ్యన్నూర్ పోలీసులు అనస్థటిస్ట్ డాక్టర్ అంజలి పొదువల్‌పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 125 కింద కేసు నమోదు చేశారు. అయితే, ఈ ఆరోపణలను బేబీ మెమోరియల్ ఆసుపత్రి యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. అనస్థీషియా ఇచ్చిన వెంటనే బాలుడికి అనూహ్యంగా గుండెపోటు వచ్చిందని, వెంటనే వెంటిలేటర్ సపోర్ట్‌తో అత్యవసర చికిత్స అందించామని వివరించింది. వైద్యపరంగా అన్ని ప్రమాణిక నిబంధనలను పాటించామని, అయినప్పటికీ ఇటువంటి దురదృష్టకర సంఘటన చోటుచేసుకోవడం బాధాకరమని యాజమాన్యం ఓ ప్రకటనలో పేర్కొంది.

# లండన్‌లో కోహ్లీని రహస్యంగా ఫొటోలు తీసిన వైనం..

బయటపెట్టిన కాక్స్

కాక్స్‌తో కలిసి ఉన్నప్పుడు విరాట్‌ను ఎవరో రహస్యంగా ఫొటోలు తీసి వైరల్ చేసిన వైనం

విరాట్ సాధారణ జీవితం కోరుకుంటాడన్న కాక్స్

ఐపీఎల్‌లో తనకు అపారమైన సపోర్ట్ ఇచ్చాడని ప్రశంస




ఇంగ్లాండ్‌లోని లండన్ లో భారత క్రికెట్ స్టార్ విరాట్ కోహ్లీని రహస్యంగా ఫొటోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేసిన ఘటనపై అతడి రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) సహచరుడు జార్డన్ కాక్స్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు. గత నెలలో లండన్‌లో ఇద్దరూ కలిసిన సందర్భంలో ఈ ఘటన జరిగింది. జార్డన్ కాక్స్ తన ఇంటర్వ్యూలో వెల్లడించిన వివరాల ప్రకారం, విరాట్‌తో కలిసి ఉండగా వందల మంది వారి పక్కనుంచి వెళ్లిపోయినా ఎవరూ గుర్తించలేదు. కానీ రెండు గంటల తర్వాత విరాట్ కాక్స్‌కు ఫోన్ చేసి "ఈ ఫొటోలు చూశావా?" అని అడిగాడు. ఎవరో రహస్యంగా వారిని చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది విరాట్‌ను చాలా బాధపెట్టిందని కాక్స్ చెప్పాడు."విరాట్ సాధారణ జీవితం గడపాలని కోరుకుంటాడు. కానీ అది సాధ్యం కావడం లేదు. ప్రజలు అతని ప్రైవసీని గౌరవించాలి" అని జార్డన్ కాక్స్ వ్యాఖ్యానించాడు. ఈ ఘటన క్రికెట్ ప్రపంచంలో ప్రైవసీ, సెలబ్రిటీల భద్రతపై చర్చనీయాంశమవుతోంది. కోహ్లీ భారత క్రికెట్‌కు మాత్రమే కాకుండా ప్రపంచ క్రికెట్‌కు కూడా ఆస్తి అని, అతనికి గౌరవం ఇవ్వాలని, ప్రైవసీని గౌరవించాలని క్రికెట్ ప్రేమికులు కోరుతున్నారు. మరోవైపు, ఐపీఎల్ 2026లో ఆర్సీబీ జట్టు టైటిల్ గెల్చుకోవడంలో విరాట్ కీలక పాత్ర పోషించాడు. ఆ సమయంలో తనకు విరాట్ చాలా మార్గదర్శకత్వం చేశాడని, తన గేమ్‌పై దృష్టి పెట్టకుండా ఇతరులకు సహాయం చేయడం విరాట్‌లో ఉన్న అపూర్వ లక్షణమని కాక్స్ ప్రశంసించాడు.

# 17 ఏళ్లకే అరుదైన గౌరవం.. 300 మంది అమెరికా నేవీ క్యాడెట్స్‌కు లీడర్‌గా భారత సంతతి విద్యార్థిని

యూఎస్ నేవీ కెడెట్ ప్రోగ్రాంలో భారత సంతతి యువతికి అరుదైన గౌరవం

17 ఏళ్ల రిధి చౌహాన్.. 300 మంది విద్యార్థుల బెటాలియన్‌కు కమాండింగ్ ఆఫీసర్

న్యూయార్క్‌లోని హైస్కూల్‌లో అత్యున్నత క్యాడెట్ ర్యాంకు సాధించిన విద్యార్థిని

రాజస్థాన్ మూలాలున్న రిధి.. భవిష్యత్తులో నేవల్ ఆఫీసర్ కావడమే లక్ష్యమని వెల్లడి




అమెరికాలో భారత సంతతికి చెందిన ఓ యువతి చిన్న వయసులోనే అరుదైన ఘనత సాధించి అందరి ప్రశంసలు అందుకుంటోంది. 17 ఏళ్ల రిధి చౌహాన్, న్యూయార్క్‌లోని ఓ హైస్కూల్‌లో నేవీ జూనియర్ రిజర్వ్ ఆఫీసర్స్ ట్రైనింగ్ కార్ప్స్ (ఎన్‌జీఆర్ఓటీసీ) ప్రోగ్రాంలో అత్యున్నత క్యాడెట్ ర్యాంకును కైవసం చేసుకుంది. సుమారు 300 మంది విద్యార్థులున్న బెటాలియన్‌కు 'బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్'గా బాధ్యతలు చేపట్టింది. క్వీన్స్‌లోని బెంజమిన్ ఎన్. కార్డోజో హైస్కూల్‌లో ఈ గౌరవం దక్కించుకుంది.

ఈ ఉన్నత పదవిలో భాగంగా రిధి వారానికి నాలుగు రోజులు తన బెటాలియన్‌లోని క్యాడెట్ల డ్రిల్ ప్రాక్టీస్, శిక్షణ, కార్యకలాపాలు, సంక్షేమాన్ని పర్యవేక్షిస్తుంది. ఇందుకోసం తరచుగా ఉదయం 7 గంటల కన్నా ముందే పాఠశాలకు చేరుకుంటుంది. యూఎస్ నేవీ సహకారంతో నడిచే ఈ కార్యక్రమంలో విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, బృంద స్ఫూర్తిని పెంపొందించడమే ప్రధాన లక్ష్యం. ఈ పదవిని చేపట్టడం ద్వారా ఈ ప్రోగ్రాంలో విద్యార్థి నాయకత్వానికి అత్యున్నత శిఖరానికి చేరినట్టయింది.దఈ స్థాయికి రావడానికి ముందు రిధి అకడమిక్ కమాండర్, స్టెమ్ (ఎస్‌టీఈఎం) కమాండర్, ప్లాటూన్ లీడర్ వంటి పలు కీలక హోదాల్లో సమర్థవంతంగా పనిచేసింది. ఆమె అకడమిక్ కమాండర్‌గా ఉన్నప్పుడు, పాఠశాల బృందం వరుసగా రెండేళ్లు జాతీయ స్థాయి లీడర్‌షిప్ అండ్ అకడమిక్ బౌల్ రెండో రౌండ్‌కు అర్హత సాధించింది. స్టెమ్ కమాండర్‌గా, యూనిట్ కోసం మొట్టమొదటి 'సీపెర్చ్' అనే అండర్‌వాటర్ రోబోట్‌ను నిర్మించడంలో క్యాడెట్లకు నాయకత్వం వహించింది. తన పదవీకాలంలో 200 మందికి పైగా తోటి క్యాడెట్లకు మార్గనిర్దేశం చేసింది.

రిధి కుటుంబానికి రాజస్థాన్‌లోని జైపూర్‌తో మూలాలు న్నాయి. ఆమె తల్లిదండ్రులు రుచికా చౌహాన్, దిలీప్ చౌహాన్. విద్య, సేవ, నాయకత్వం పట్ల తన కుటుంబం ఇచ్చిన ప్రోత్సాహం, అలాగే, బీఏపీఎస్ స్వామినారాయణ్ సంప్రదాయం నుంచి పొందిన ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం తన విలువలను తీర్చిదిద్దాయని రిధి పేర్కొంది. ఈ మూడేళ్ల కార్యక్రమంలో తాను ఎన్నో పాఠాలు నేర్చుకున్నానని, నాయకత్వం అంటే ఇతరులపై చూపించే సానుకూల ప్రభావమని అర్థం చేసుకున్నానని తెలిపింది. భవిష్యత్తులో యునైటెడ్ స్టేట్స్ నేవల్ అకాడమీలో చేరి, నేవల్ ఆఫీసర్‌గా దేశానికి సేవలు అందించడమే తన లక్ష్యమని రిధి స్పష్టం చేసింది.

# స్నేహితుల పుట్టినరోజును గుర్తుచేసేలా వాట్సాప్‌లో త్వరలో కొత్త ఫీచర్!

బర్త్‌డే రిమైండర్ ఫీచర్‌పై పనిచేస్తున్న వాట్సాప్ – ఆండ్రాయిడ్ బీటా వెర్షన్ 2.26.27.3లో గుర్తింపు

పుట్టినరోజు నాడు ప్రత్యేక నోటిఫికేషన్ పంపే అవకాశం – వాట్సాప్‌లో యూజర్ల పుట్టిన తేదీ వివరాలు ఉంటేనే ఫీచర్ పనిచేస్తుంది




ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఉపయోగిస్తున్న మెసేజింగ్ యాప్ వాట్సాప్ మరో ఉపయోగకరమైన ఫీచర్‌ను తీసుకురానుంది. ఇకపై స్నేహితులు, కుటుంబ సభ్యుల పుట్టినరోజులు గుర్తుంచుకోవడానికి ప్రత్యేకంగా క్యాలెండర్ లేదా రిమైండర్ యాప్‌ల అవసరం లేకుండా.. వాట్సాప్‌లోనే బర్త్‌డే రిమైండర్ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సంస్థ యోచిస్తోంది. ప్రస్తుతం ఈ ఫీచర్ అభివృద్ధి దశలో ఉందని సమాచారం. 'వాబీటాఇన్ఫో' వివరాల ప్రకారం.. ఆండ్రాయిడ్ బీటా వెర్షన్ 2.26.27.3లో ఈ ఫీచర్‌కు సంబంధించిన వివరాలు గుర్తించారు. ఇందులో సేవ్ చేసిన కాంటాక్ట్‌ల పుట్టినరోజులను ఒకే చోట చూపించే 'బర్త్‌డేస్' అనే ప్రత్యేక సెక్షన్‌ను వాట్సాప్ తీసుకురానుంది. దీంతో త్వరలో ఎవరి పుట్టినరోజు ఉందో యాప్‌లోనే సులభంగా తెలుసుకోవచ్చు. ఈ ఫీచర్ అందుబాటులోకి వచ్చిన తర్వాత.. కాంటాక్ట్ పుట్టినరోజు నాడు వాట్సాప్ యాప్‌లోనే ప్రత్యేక నోటిఫికేషన్ పంపే అవకాశం ఉంది. ఆ నోటిఫికేషన్‌పై ట్యాప్ చేసి నేరుగా ఆ వ్యక్తి చాట్‌లోకి వెళ్లి వెంటనే శుభాకాంక్షలు పంపించవచ్చు. ఈ ఫీచర్ పనిచేయాలంటే వాట్సాప్‌లో యూజర్ల పుట్టిన తేదీ వివరాలు ఉండాలి. ప్రస్తుతం అమెరికాలోని కొన్ని రాష్ట్రాల్లో వయస్సు ధ్రువీకరణ నిబంధనల కారణంగా యూజర్ల నుంచి ఈ వివరాలను సేకరిస్తోంది. అయితే ఇతర దేశాల్లో లేదా ప్రాంతాల్లో పుట్టిన తేదీ నమోదు తప్పనిసరి కాకపోవడంతో.. యూజర్లు స్వచ్ఛందంగా తమ పుట్టిన తేదీని నమోదు చేస్తేనే ఈ ఫీచర్ ఉప యోగపడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ ఫీచర్‌లో పుట్టిన తేదీని ఎవరికి చూపించాలి? ఎవరికి చూపించ కూడదు? వంటి ప్రైవసీ నియంత్రణలు అందుబాటులో లేవు. అయితే ఫీచర్ ఇంకా అభివృద్ధి దశలోనే ఉన్నం దున.. అధికారికంగా విడుదల చేసే సమయానికి ప్రైవసీ ఆప్షన్‌లను కూడా చేర్చే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. ఈ బర్త్‌డే రిమైండర్ ఫీచర్‌పై మెటా లేదా వాట్సాప్ ఇప్పటివరకు అధికారిక ప్రకటన చేయలేదు. ప్రస్తుతం ఇది ఆండ్రాయిడ్ బీటా వెర్షన్‌లో అభివృద్ధి దశలో ఉండగా.. స్టేబుల్ వెర్షన్‌లో ఎప్పుడు అందు బాటులోకి వస్తుందనే విషయంపై ఇంకా స్పష్టత లేదు.

# పీఎఫ్ ఖాతాల్లో వడ్డీ డబ్బులు.. జులై 15 నాటికి అందరి ఖాతాల్లో వడ్డీ జమ

2025-26 ఆర్థిక సంవత్సరానికి పీఎఫ్ వడ్డీ జమ ప్రారంభం – 34 కోట్ల మంది సభ్యులకు 8.25 శాతం చొప్పున వడ్డీ

మొత్తం రూ.1.44 లక్షల కోట్లకు పైగా వడ్డీని జమ చేస్తున్న ఈపీఎఫ్ఓ – జులై 15 నాటికి పాస్‌బుక్‌లలో కనిపించనున్న కొత్త బ్యాలెన్స్

కొత్త ఐటీ సిస్టమ్ ద్వారా వేగవంతంగా వడ్డీ జమ ప్రక్రియ

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) తన చందాదారులకు తీపి కబురు అందించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ 8.25 శాతం వడ్డీని ఖాతాల్లో జమ చేసే ప్రక్రియను ప్రారంభించింది. ఈ ప్రక్రియ ద్వారా దేశవ్యాప్తంగా సుమారు 34 కోట్ల మంది సభ్యుల ఖాతాల్లోకి వడ్డీ సొమ్ము జమ కానుంది. 2026 జులై 15 నాటికి సభ్యులందరి పాస్‌బుక్‌లలో అప్‌డేట్ అయిన బ్యాలెన్స్ కనిపిస్తుందని అధికారులు వెల్లడిం చారు. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ఇటీవల ఈ విషయాన్ని ప్రకటించారు. కొత్తగా ప్రవేశపెట్టిన కేంద్రీకృత ఐటీ ఆధారిత సేవల (సీఐటీఈఎస్) వ్యవస్థ ద్వారా రూ.1.44 లక్షల కోట్లకు పైగా వడ్డీని ఆటోమేటిక్‌గా ప్రాసెస్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గతంలో వడ్డీ జమ ప్రక్రియ అక్టోబర్ లేదా నవంబర్ వరకు ఆలస్యమయ్యేదని, అయితే సరికొత్త సాంకేతికతతో ఈసారి ప్రక్రియ అత్యంత వేగంగా పూర్తవుతోందని ఆయన పేర్కొన్నారు.

జులై 11 నాటికే సుమారు 80 శాతం ఖాతాల్లో వడ్డీ జమ అయినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. మిగిలిన ఖాతాలకు కూడా జులై మధ్య నాటికి ప్రక్రియ పూర్తిచేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒకవేళ తమ ఖాతాలో వడ్డీ వెంటనే కనిపించకపోయినా సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సిస్టమ్ అప్‌డేట్ అవుతున్నందున కొద్ది రోజుల్లో బ్యాలెన్స్ కనిపిస్తుందని అధికారులు సూచించారు.

**బ్యాలెన్స్ ఎలా చెక్ చేసుకోవాలి?**

వడ్డీ జమ అయ్యాక సభ్యులు తమ పీఎఫ్ బ్యాలెన్స్‌ను పలు మార్గాల్లో తనిఖీ చేసుకోవచ్చు:

ఈపీఎఫ్ఓ పోర్టల్: యూఏఎన్ నంబర్, పాస్‌వర్డ్‌తో లాగిన్ అయి 'వ్యూ పాస్‌బుక్' ఆప్షన్ ద్వారా బ్యాలెన్స్ చూడవచ్చు.

ఉమంగ్ యాప్: ఈ యాప్‌లో యూఏఎన్ లింక్ చేసుకుని పీఎఫ్ బ్యాలెన్స్ వివరాలు పొందవచ్చు.

ఎస్సెమ్మెస్ సర్వీస్: రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుంచి "EPFOHO UAN" అని టైప్ చేసి 7738299899 నంబర్‌కు ఎస్సెమ్మెస్ పంపడం ద్వారా బ్యాలెన్స్ తెలుసుకోవచ్చు.

# కిడ్నీలో రాళ్లు ఉన్నాయా? ఈ ఆహార పదార్థాలతో చాలా జాగ్రత్త!

**ఆరోగ్యకరమైన కొన్ని ఆహారాలు కూడా కిడ్నీ స్టోన్స్ ముప్పును పెంచుతాయి**
**ఆక్సలేట్ అధికంగా ఉండే పదార్థాలే ఇందుకు ప్రధాన కారణం**
**రాగులు, జీడిపప్పు, టమాటాలు వంటివి పరిమితంగా తీసుకోవాలి**
**కిడ్నీలో రాళ్లు రాకుండా నీరు ఎక్కువగా తాగడం, ఉప్పు తగ్గించడం ముఖ్యం**
**ఏదైనా సమస్య ఉంటే వైద్యుల సూచనలు పాటించడం తప్పనిసరి**



ఆరోగ్యంగా ఉండాలని మనం తీసుకునే కొన్ని ఆహార పదార్థాలే మన కిడ్నీలకు ముప్పుగా పరిణమించే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కిడ్నీలో రాళ్ల (కాల్షియం ఆక్సలేట్ స్టోన్స్) సమస్యతో బాధపడేవారు కొన్ని పోషకాహారాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. వీటిలో ఆక్సలేట్ (రాఇుఖశ్రీఞవ) అధికంగా ఉండటమే ఇందుకు కారణం.

**ఆక్సలేట్ అధికంగా ఉండే ఆహారాలివే..**

మనలో చాలామంది ఆరోగ్యకరమని భావించే రాగులు, జీడిపప్పు, దానిమ్మ, డార్క్ చాక్లెట్, టమాటా (ముఖ్యంగా గింజలు), పొద్దుతిరుగుడు విత్తనాలు, వేరుశెనగలు, రాజగిరా (తోటకూర గింజల పిండి) వంటి వాటిలో ఆక్సలేట్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. ఈ పదార్థాలను తరచుగా, అధిక మోతాదులో తీసుకున్నప్పుడు మూత్రంలో ఆక్సలేట్ స్థాయిలు పెరిగి, అవి కాల్షియంతో కలిసి రాళ్లుగా మారే అవకాశం ఉంటుంది. కాబట్టి, కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారు లేదా ఆ ముప్పు పొంచి ఉన్నవారు ఈ పదార్థాలను పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు కానీ, పరిమితంగా తీసుకోవడం చాలా ముఖ్యం.

**నివారణకు ఏం చేయాలి?**

కిడ్నీలో రాళ్ల సమస్యను నివారించడానికి జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం చాలా అవసరం.

ప్రతిరోజూ తప్పనిసరిగా 2.5 నుంచి 3 లీటర్ల నీరు తాగాలి. ఇది మూత్రంలో ఆక్సలేట్లను పలుచబరచి రాళ్లు ఏర్పడకుండా నిరోధిస్తుంది.

ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను తగ్గించాలి.

ఆహారంలో తగినంత కాల్షియం ఉండేలా చూసుకోవాలి. ఏవైనా సందేహాలుంటే వైద్యుడు లేదా డైటీషియన్ సూచనలు పాటిస్తూ సరైన ఆహార నియమాలను అనుసరించడం ద్వారా కిడ్నీలను ఆరోగ్యంగా కాపాడుకోవచ్చు.

# వియత్నాంలో ఘోర ప్రమాదం.. ఏపీ, తెలంగాణ వాసులతో వెళుతున్న బోట్ మునక... 15 మంది మృతి

**వియత్నాంలో భారత పర్యాటకులతో వెళుతున్న స్పీడ్‌బోట్ బోల్తా - ప్రమాదంలో గాయపడిన పలువురి పరిస్థితి విషమం**
**ఫు క్వాక్ దీవి సమీపంలో అదుపుతప్పిన పడవ - రంగంలోకి దిగిన భారత ఎంబసీ.. సహాయక చర్యలు ముమ్మరం**

వియత్నాంలో భారత పర్యాటకులతో ప్రయాణిస్తున్న ఒక స్పీడ్ బోట్ సముద్రంలో బోల్తా పడి మునిగిపోయింది. ఫు క్వాక్ ద్వీపం సమీపంలో శనివారం ఉదయం చోటుచేసుకున్న ఈ ఘోర ప్రమాదంలో కనీసం 15 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. ప్రతికూల వాతావరణం పరిస్థితుల కారణంగానే ఈ దుర్ఘటన జరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఓషన్ పెరల్ ఐలాండ్ కంపెనీకి చెందిన 'ఏజీ-26751' అనే పర్యాటక స్పీడ్ బోటులో భారత పర్యాటకులు సిబ్బందితో కలిసి విహారయాత్రకు వెళ్లారు. ఫు క్వాక్ దీవి సమీపంలోని హోన్ మే రుట్ న్గోయి ప్రాంతంలో ప్రయాణిస్తున్న సమయంలో, బలమైన గాలులు మరియు అలల ఉద్ధృతికి పడవ అదుపుతప్పి బోల్తా పడింది. స్థానిక అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు సుమారు 21 మందిని రక్షించగా, వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రులకు తరలించారు. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. ఒక మొబైల్ కంపెనీ తరఫున సుమారు 250 మంది డిస్ట్రిబ్యూటర్లు వియత్నాం పర్యటనకు వెళ్లారు. వీరిలో ఆంధ్రప్రదేశ్?కు చెందిన వారు 35 మంది, తెలంగాణకు చెందిన వారు 40 మంది ఉన్నారు. మృతుల్లో మచిలీపట్నంకు చెందిన డిస్ట్రిబ్యూటర్ గిల్లి కిశోర్ భార్య జయశ్రీ, కడపకు చెందిన ముడియం శ్రీధర్ ఉన్నట్లు గుర్తించారు. గిల్లి కిశోర్ పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు సమాచారం. కడపకు చెందిన నయీమ్ అనే డిస్ట్రిబ్యూటర్ ఆ బోటు ఎక్కకపోవడంతో త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. మొత్తం ఐదు బోట్లలో పర్యాటకులు విహారానికి వెళ్లగా, అందులో ఒక బోటు ప్రమాదానికి గురైంది. ఈ విషాద ఘటనపై వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం తక్షణమే స్పందించింది. ప్రమాదాన్ని ధ్రువీకరిస్తూ ఒక ప్రకటన విడుదల చేసిన కార్యాలయం, సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొంది. బాధితుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు హో చి మిన్ సిటీ, హనోయ్‌లలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు.

ఇందుకోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను (+84 36 281 7930, +84 91 552 37 14, +84 33 452 0414, +84 91 308 9165) కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు.

# రొనాల్డో సోషల్ మీడియా పోస్ట్‌పై ఫ్యాన్స్ ఫైర్.. ఎందుకంటే?

ఫిఫా ప్రపంచకప్ 2026 నుంచి తమ జట్టు పోర్చుగల్ నిష్క్రమించిన కొన్ని రోజులకే ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో పెట్టిన ఒక సోషల్ మీడియా పోస్ట్ తీవ్ర దుమారం రేపుతోంది. జట్టు ఓటమి బాధలో ఉండగా, పాత విజయాలను గుర్తుచేసుకోవడం ఏమిటంటూ అభిమానులు ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో రొనాల్డోను ట్రోలింగ్ చేస్తూ విమర్శల వర్షం కురిపిస్తున్నారు.

**అసలేం జరిగిందంటే..!**

పోర్చుగల్ ఫుట్‌బాల్ చరిత్రలోనే అతిపెద్ద టైటిల్ అయిన యూరో 2016 ఛాంపియన్‌షిప్ గెలిచి పదేళ్లు పూర్తయిన సందర్భంగా రొనాల్డో తన సోషల్ మీడియా ఖాతాల్లో ఒక పోస్ట్ పెట్టాడు. "లక్షలాది మంది విజయం" అనే క్యాప్షన్‌తో ఆ మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నాడు. అయితే, ఇదే తన చివరి ప్రపంచకప్ అని ప్రకటించి, టోర్నీ నుంచి కన్నీళ్లతో నిష్క్రమించిన కొద్ది రోజులకే ఈ పోస్ట్ పెట్టడం అభిమానులకు నచ్చలేదు. సాధారణంగా క్రీడాకారులు పాత విజయాలను గుర్తుచేసుకోవడం సహజమే అయినా, రొనాల్డో ఎంచుకున్న సమయం సరికాదని వారు అభిప్రాయపడుతున్నారు. "గతంలో బతుకుతున్నావు" అంటూ కొందరు ఘాటుగా విమర్శిస్తున్నారు.



**యూరో కప్ కూడా ప్రపంచకప్ లాంటిదేనన్న రొనాల్డో**

కొన్ని రోజుల క్రితం ప్రపంచకప్ నుంచి నిష్క్రమించిన తర్వాత రొనాల్డో మాట్లాడుతూ.. యూరోపియన్ ఛాంపియన్‌షిప్ కూడా తనకు ప్రపంచకప్ అంత ముఖ్యమైనదేనని వ్యాఖ్యానించారు. "నేను పోర్చుగల్ తరఫున మూడు టైటిళ్లు గెలిచాను. నా రాకముందు పోర్చుగల్ ఒక్క టైటిల్ కూడా గెలవలేదు. 2016లో గెలిచిన యూరోపియన్ ఛాంపియన్‌షిప్ జాతీయ జట్టు సాధించిన అతిపెద్ద విజయం. నిజం చెప్పాలంటే, అది నాకు ప్రపంచకప్ అంతటి ప్రాధాన్యమున్న టైటిల్" అని రొనాల్డో అన్నారు. బహుశా ఈ అభిప్రాయంతోనే ఆయన యూరో విజయంపై పోస్ట్ పెట్టి ఉండవచ్చని భావిస్తున్నారు.

పోర్చుగల్ తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడి, అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా రొనాల్డో చరిత్ర సృష్టించాడు. అతని నాయకత్వంలోనే జట్టు యూరో 2016 టైటిల్‌తో పాటు యూఈఎఫ్‌ఏ నేషన్స్ లీగ్ కిరీటాన్ని కూడా గెలుచుకుంది. ఈసారి ప్రపంచకప్‌లో ఫేవరెట్లలో ఒకటిగా బరిలోకి దిగిన పోర్చుగల్, రౌండ్ ఆఫ్ 16లో స్పెయిన్ చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. తన చివరి ప్రపంచకప్‌లోనూ టైటిల్ గెలవలేకపోయానన్న బాధతో రొనాల్డో కన్నీటిపర్యంతమయ్యాడు. ఈ భావోద్వేగపూరిత వీడ్కోలు తర్వాత ఆయన పెట్టిన పోస్ట్, అభిమానుల్లో భిన్నాభిప్రాయాలకు దారితీసింది.



# లార్డ్స్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ చారిత్రక రికార్డ్..

**తొలి భారత క్రికెటర్‌గా అరుదైన ఘనత!**
**లార్డ్స్‌లో చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ కౌర్**
**టెస్టు, వన్డే, టీ20లలో హాఫ్ సెంచరీ చేసిన తొలి భారత క్రికెటర్‌గా రికార్డ్**
**ఇంగ్లండ్‌తో తొలి మహిళల టెస్టులో 58 పరుగులు చేసిన కెప్టెన్**

'క్రికెట్ మక్కా'గా పేరుగాంచిన చారిత్రక లార్డ్స్ మైదానంలో భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. క్రికెట్‌లోని మూడు ఫార్మాట్లు అయిన టెస్టు, వన్డే, టీ20లలో ఈ మైదానంలో అర్ధశతకం సాధించిన తొలి భారత క్రికెటర్‌గా (పురుషులు, మహిళలతో సహా) ఆమె చరిత్ర సృష్టించింది. అంతేకాకుండా ప్రపంచంలో ఈ ఘనత సాధించిన తొలి మహిళా క్రికెటర్‌గా కూడా నిలిచింది. ఇంగ్లండ్‌తో నిన్న ప్రారంభమైన తొలి మహిళల టెస్టు మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ ఈ అసాధారణ ఫీట్‌ను అందుకుంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టు ఆరంభంలో తడబడింది. 37 పరుగులకే యువ ఓపెనర్ షఫాలీ వర్మ, యాస్తికా భాటియా వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట సమయంలో సీనియర్ ఓపెనర్ స్మృతి మంధాన (83), జెమీమా రోడ్రిగ్స్ (35) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 64 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అనంతరం కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధానతో కలిసి భారత స్కోరు బోర్డును ముందుకు నడిపించింది. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 89 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఎంతో నిలకడగా ఆడిన హర్మన్‌ప్రీత్, 121 బంతుల్లో 58 పరుగులు చేసి తన చారిత్రక హాఫ్ సెంచరీని పూర్తి చేసుకుంది. అయితే, టీ విరామానికి ముందు అరంగేట్ర బౌలర్ మ్యాడీ విలియర్స్ బౌలింగ్‌లో ఆమె క్లీన్ బౌల్డ్ అయింది. ఇప్పటికే లార్డ్స్‌లో వన్డే, టీ20లలో అర్ధశతకాలు చేసిన 37 ఏళ్ల కౌర్, తన తొలి టెస్టు ఇన్నింగ్స్‌లోనే ఈ ఘనత సాధించడం విశేషం. స్మృతి, హర్మన్‌ప్రీత్ ఔటైన తర్వాత, లోయర్ ఆర్డర్‌లో దీప్తి శర్మ (57) అద్భుతంగా రాణించడంతో భారత జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో 285 పరుగుల గౌరవప్రదమైన స్కోరు వద్ద ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లండ్, తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ నష్టానికి 21 పరుగులు చేసింది. ప్రస్తుతం భారత్ కంటే 264 పరుగులు వెనుకబడి ఉంది. లార్డ్స్ మైదానంలో మహిళల టెస్టు జరగడం ఇదే ప్రప్రథమం కాగా, ఈ చారిత్రక మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ అరుదైన రికార్డు నెలకొల్పడం భారత క్రికెట్ అభిమానులకు గర్వకారణంగా నిలిచింది.

# గడియారం ప్రకటనల్లో 10:10 మాత్రమే ఎందుకు కనిపిస్తుంది? దీని వెనుక సైకాలజీ ఇదే

**అందంగా కనిపించేలా ఉండటమే ప్రధాన కారణం**
**బ్రాండ్ లోగో స్పష్టంగా కనిపిస్తుంది**
**10:10 'నవ్వు' ఆకారంలా కనిపిస్తుందని నిపుణుల అభిప్రాయం**
**డేట్ విండో, ఇతర డిజైన్‌లు కూడా కనిపిస్తాయి**
**ఇప్పుడు ఇది వాచ్ పరిశ్రమలో సంప్రదాయంగా మారింది**





వాచ్‌లు, గడియారాల ప్రకటనలు చూసినప్పుడు ఒక విషయం చాలా మందికి కనిపించి ఉంటుంది. దాదాపు అన్ని ప్రకటనల్లోనూ గడియారం 10:10 సమయాన్నే చూపిస్తుంది. ఇది యాదృచ్ఛికంగా పెట్టింది కాదు. వినియోగదారులను ఆకట్టుకునేందుకు వాచ్ కంపెనీలు అనుసరిస్తున్న తెలివైన మార్కెటింగ్ వ్యూహమిది. 10:10 సమయంలో గంటలు, నిమిషాల ముళ్లు 'ఎ' ఆకారంలో కనిపిస్తాయి. దీంతో గడియారం బ్యాలెన్స్‌డ్‌గా, ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అంతేకాదు.. బ్రాండ్ లోగో లేదా డయల్‌పై ఉన్న నంబర్లను ముల్లులు కప్పివేయవు. దీంతో వాచ్ డిజైన్ మొత్తం స్పష్టంగా కనిపిస్తుంది. కొందరు నిపుణుల అభిప్రాయం ప్రకారం 10:10 ఆకారం చిరునవ్వును పోలి ఉండటం వల్ల వినియోగదారులపై సానుకూల ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. అలాగే చాలా వాచ్‌లలో ఉండే డేట్ విండో, చిన్న డయల్స్ వంటి ఫీచర్లు కూడా ఈ సమయంలో స్పష్టంగా కనిపిస్తాయి. గతంలో కొన్ని కంపెనీలు 8:20 వంటి సమయాలను ఉపయోగించినా.. 10:10 మరింత అందంగా కనిపించడంతో అదే పరిశ్రమలో ప్రామాణికంగా మారింది. అందుకే నేడు మ్యాగజైన్‌లు, హోర్డింగ్‌లు, ఆన్‌లైన్ ప్రకటనలు, షోరూమ్‌ల్లోని వాచ్‌లలో కూడా ఎక్కువగా 10:10 సమయమే కనిపిస్తోంది.

# హైదరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో నాగుపాము పిల్లల కలకలం

**మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో మూడు నాగుపాము పిల్లలు**
**సమీపంలోని చిత్తడి నేలల నుంచి వచ్చినట్లు భావిస్తున్న అధికారులు**
**సమాచారంతో వెంటనే స్పందించిన ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ**
**పాము పిల్లలను పట్టుకుని సురక్షిత ప్రాంతానికి తరలింపు**

హైదరాబాద్, సింధూరదర్శిని: మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఒక్కసారిగా కలకలం రేగింది. స్టేషన్ ప్రాంగణంలోకి మూడు నాగుపాము పిల్లలు ప్రవేశించడంతో సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే వారు వన్యప్రాణి సంరక్షణ నిపుణులకు సమాచారం అందించగా, వారు అక్కడికి చేరుకుని ఆ పాము పిల్లలను సురక్షితంగా పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మూడు విషపూరితమైన పాము పిల్లలను గమనించిన సిబ్బంది, సమీపంలోని పొదలు లేదా చిత్తడి నేలల నుంచి ఇవి వచ్చి ఉంటాయని భావించారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 'ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ' సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న నిపుణుల బృందం ఆ మూడు నాగుపాము పిల్లలను చాకచక్యంగా బంధించింది. పట్టుకున్న పాములను నిపుణులు సురక్షిత ప్రాంతంలో విడిచిపెట్టారు. సకాలంలో స్పందించి పాములను పట్టుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. నగరం వేగంగా విస్తరిస్తున్న క్రమంలో ఇలాంటి మానవ-వన్యప్రాణి సంఘర్షణలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో పాములు, ఇతర జీవులు జనావాసాల్లోకి రావడం సాధారణంగా కనిపిస్తోంది.



# సినిమా న్యూస్



## నా చివరి సినిమా కూడా ఇక్కడే.. 'లెనిన్' సక్సెస్ మీట్‌లో ఏడ్చేసిన భాగ్యశ్రీ బోర్సే.. ఇదిగో వీడియో!

**'లెనిన్' సినిమా సక్సెస్ మీట్‌లో భావోద్వేగానికి గురైన నటి భాగ్యశ్రీ బోర్సే**

**దర్శకుడు మురళి కిషోర్, హీరో అఖిల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు**

**అభిమానుల గురించి మాట్లాడుతూ వేదికపైనే కన్నీళ్లు పెట్టుకున్న వైనం**

**హైదరాబాద్ తన కర్మభూమి అన్న హీరోయిన్**

**తన చివరి సినిమా కూడా ఇక్కడే చేయాలనుకుంటున్నానని వ్యాఖ్య**

అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' చిత్రం విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం ఇవాళ సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి హాజరైన హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. అభిమానులకు, చిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ వేదికపైనే కన్నీళ్లు పెట్టుకున్నారు. తనను ఈ స్థాయికి తీసుకొచ్చింది అభిమానుల ప్రోత్సాహమేనని ఆమె ఉద్వేగంగా అన్నారు. ఈ సందర్భంగా భాగ్యశ్రీ మాట్లాడుతూ.. "ఈ రోజు నేను చాలా ఎమోషనల్‌గా ఉన్నాను. అందుకే నా మనసులో ఉన్నది మాట్లాడాలనుకుంటున్నాను. నేను ఈ రోజు ఇక్కడ ఉండటానికి కారణమైన వ్యక్తి, మా దర్శకుడు మురళి కిశోర్‌కి ముందుగా ధన్యవాదాలు చెప్పాలి. మీరు నాకు 'భారతి' పాత్ర ఇవ్వకపోయి ఉంటే, ఈ రోజు నాకు ఇంతటి ప్రశంసలు దక్కేవి కావు. నా మీద నమ్మకం ఉంచి, నన్ను భారతిగా తెరపై నిలబెట్టినందుకు మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాను" అని దర్శకుడికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం హీరో అఖిల్ గురించి మాట్లాడుతూ.. "అఖిల్ నువ్వు ఎంత కష్టపడ్డావో పక్కనుండి నేను చూశాను. గత పదేళ్లుగా నీ ప్రయాణం నాకు తెలియకపోయినా, అనుకున్న ఫలితాలు రానప్పుడు ఎలా ఉంటుందో నేను ఊహించగలను. రక్తం, చెమట, కన్నీళ్లు



చిందించి పనిచేశావు. సెట్‌లో ఒక్క క్షణం కూడా ఖాళీగా కూర్చోవడం నేను చూడలేదు. ప్రతిదీ సరిగ్గా జరగాలని తపించేవాడివి. నువ్వు ఇంతటి ప్రేమకు, విజయానికి అర్హుడివి. పదో తేదీన నీకు విజయం వస్తుందని చెప్పాను, అది వచ్చింది. అఖిల్, నువ్వు వచ్చేశావ్. నీతో కలిసి మళ్లీ నటించడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. నువ్వొక అద్భుతమైన పెర్ఫార్మర్" అంటూ ప్రశంసించారు. చివరగా తన అభిమానుల గురించి మాట్లాడుతూ భాగ్యశ్రీ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. కన్నీళ్లను ఆపుకోలేకపోయారు. "గత ఏడాదిన్నరగా నా ప్రయాణంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నాను. నేను కిందపడిపోయిన ప్రతిసారీ, నా అభిమానులు పంపిన మెసేజ్‌లు, రీల్స్, వారు చూపిన నిరంతర ప్రోత్సాహమే నన్ను ఈ రోజు ఇక్కడ నిలబెట్టింది" అంటూ ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. కొద్దిసేపటి తర్వాత తేరుకుని.. "నేనొకటే చెప్పాలనుకుంటున్నాను. హైదరాబాద్ నా కర్మభూమి. నా చివరి సినిమా కూడా ఇక్కడే చేయాలని కోరుకుంటున్నాను. అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని తన ప్రసంగాన్ని ముగించారు. మురళి కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లెనిన్' చిత్రంలో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే 'భారతి' అనే పాత్రలో నటించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి స్పందనతో దూసుకుపోతోంది. ఈ సినిమాకు నవీన్ కుమార్ సినిమాటోగ్రఫీ అందించగా, తమన్ సంగీతం సమకూర్చారు. నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరించారు.

## ఎన్టీఆర్ 'గాడ్ ఆఫ్ వార్' షూటింగ్ ఎప్పుడు?

ఎన్టీఆర్, త్రివిక్రమ్ కాంబో మూవీ కోసం ప్రేక్షకులు చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు. గతంలో వీరిద్దరూ కలిసి 'అరవింద సమేత' సినిమాను చేసిన విషయం తెల్సిందే. 2018లో ఆ సినిమా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఎన్టీఆర్‌లోని సరికొత్త యాంగిల్‌ను అరవింద సమేత సినిమా చూపించింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎన్టీఆర్ బాడీ లాంగ్వేజ్ బాగా తెలిసిన త్రివిక్రమ్ మరో సినిమాను చేయాలని ఫ్యాన్స్ చాలా కాలంగా కోరుకుంటూ వస్తున్నారు. ఎట్టకేలకు ఎన్టీఆర్, త్రివిక్రమ్ కాంబో మూవీ అధికారిక ప్రకటన వచ్చింది. ఈసారి అంతకు మించి అన్నట్లుగా ఒక భారీ సబ్జెక్ట్‌తో వీరు రాబోతున్నారు.

ఇటీవల ఎన్టీఆర్ బర్త్‌డే సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సుబ్రమణ్య స్వామి నేపథ్యంలో ఈ సినిమా ఉంటుందని యూనిట్ సభ్యులు ఇప్పటికే చెప్పకనే చెప్పారు. ఎన్టీఆర్ 'గాడ్ ఆఫ్ వార్' మూవీ... ఈ సినిమాకు అభిమానులు 'గాడ్ ఆఫ్ వార్' అనే టైటిల్‌గా చెప్పుకుంటున్నారు. అయితే ఇప్పటి వరకు త్రివిక్రమ్ అండ్ టీం నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. అభిమానులు మాత్రం ఈ సినిమా సుబ్రమణ్యస్వామి బ్యాక్‌డ్రాప్ అనగానే ఎవరికి వారు ఊహించేసుకుంటున్నారు. ఎన్టీఆర్ అభిమానులు మాత్రమే కాకుండా తెలుగు ప్రేక్షకులు అంతా ఈ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. త్రివిక్రమ్ ప్రస్తుతం వెంకటేష్‌తో ఒక సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా ఈ ఏడాది చివరి వరకు పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయి. ఆ సినిమా పూర్తి కాగానే ఎన్టీఆర్‌తో సినిమాను మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి.

షూటింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో ఈ ఏడాది చివరి వరకు ప్రారంభించాలని ఎన్టీఆర్ భావిస్తున్నాడట. ప్రస్తుతం ఎన్టీఆర్ 'డ్రాగన్' సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నాడు. మరో మూడు నెలల్లో డ్రాగన్ పూర్తి కావచ్చని సమాచారం అందుతోంది.

## 'డోస్' మూవీ రివ్యూ!

శుక్రవారం వచ్చిందనగానే ఓటీటీ లవర్స్ అంతా కూడా మలయాళం నుంచి ఏమైనా థ్రిల్లర్ సినిమాలు వచ్చాయేమోనని తప్పకుండా సెర్చ్ చేస్తారు. అందుకు కారణం ఈ జోనర్ నుంచి వచ్చే మలయాళ సినిమాలు ఒక రేంజ్ లో ఆకట్టుకుంటాయనే నమ్మకం. అలాంటి ఆడియన్స్ ఆసక్తికి తగినట్టుగానే ఈ శుక్రవారం ( జులై 10)వ తేదీన ఒక సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా పేరే 'డోస్'. సైకలాజికల్ థ్రిల్లర్ జోనర్ లో రూపొందిన ఈ సినిమా, 'అమెజాన్ ప్రైమ్'తో పాటు లైన్స్ గేట్ ప్లే .. 'ఆహా'లోను అందుబాటులో ఉంది.

ప్రకాశ్ (సిజూ విల్సన్) ఒక కార్పొరేట్ హాస్పిటల్లో డాక్టర్ గా పనిచేస్తుంటాడు. అతని భార్య దివ్య ( కృషా కురూప్) అనారోగ్యంతో బాధపడుతూ ఉంటుంది. ఆమె అంటే అతనికి చాలా ఇష్టం. అందువలన ఆమె కోసం హాస్పిటల్ కి అందుబాటులోనే అతను నివసిస్తూ ఉంటాడు. అదే హాస్పిటల్లో అరుంధతి (దృశ్య రఘునాథ్) పనిచేస్తూ ఉంటుంది. చాలా కేసులు ఆమెనే డీల్ చేస్తూ ఉంటుంది. ఆమె భర్త 'పీటర్' మీడియాలో వర్క్ చేస్తుంటాడు.

గతంలో ప్రకాశ్ .. అరుంధతి ప్రేమించుకుంటారు. అయితే కొన్ని కారణాల వలన ఆమెను ప్రకాశ్ పెళ్లి చేసుకోలేకపోతాడు. గర్భవతి అయిన తనని వదిలేసి వెళ్లిన అతనిపై అరుంధతి కోపంగా ఉంటుంది. ఇద్దరూ మాట్లాడుకోపోయినప్పటికీ, ఒకే హాస్పిటల్లో పనిచేస్తుంటారు. అక్కడే జూనియర్ డాక్టర్ గా 'నిఖిల్' పనిచేస్తుంటాడు. ఆ హాస్పిటల్ కి 'సీఈఓ' గా ఉన్న గోపీనాథ్ ( జగదీశ్) కూతురు 'అభిరామి'ని అతను ప్రేమిస్తూ ఉంటాడు. అయితే నిఖిల్ ధోరణి నచ్చని కారణంగా అభిరామి అతనికి దూరంగా ఉంటుంది.




కొన్ని రోజులుగా ప్రకాశ్ చాలా డిప్రెషన్ లో ఉంటాడు. ఎందుకంటే తను టేకప్ చేసిన కేసులన్నీ ఫెయిల్ అవుతుంటాయి. పేషంట్లు ఒకరి తరువాత ఒకరిగా చనిపోతుంటారు. తనపై గల కోపంతో అరుంధతినే ఇలా చేస్తుందనే అనుమానం అతనికి కలుగుతుంది. ఫలితంగా ఈ కేసును పరిష్కరించడానికి పోలీస్ ఆఫీసర్ వివేక్ (అశ్విన్ కుమార్) రంగంలోకి దిగుతాడు. అతని ఇన్వెస్టిగేషన్ లో ఎలాంటి నిజాలు బయటపడతాయి? నేరస్థులు ఎవరు? అనేది మిగతా కథ.

ఈ కథ చాలావరకూ హాస్పిటల్ చుట్టూ తిరుగుతుంది. హాస్పిటల్లోని రోగులు అనుమానాస్పదంగా చనిపోతుంటారు. ఆ మరణాలవెనుక ఎవరున్నారు? అందుకు గల కారణాలు ఎలాంటివి? ఏ కేసును పరిష్కరించడానికి రంగంలోకి దిగిన పోలీస్ ఆఫీసర్ వివేక్ ఎలాంటి సవాళ్లను ఎదుర్కోవలసి వస్తుంది? అనేది ఈ కథలోని ప్రధానమైన అంశం. మెడికల్ మాఫియా .. మెడికల్ థ్రిల్లర్ నేపథ్యంలో అడపాదడపా సినిమాలు వస్తూనే ఉన్నాయి. ఒక మెడిసిన్ ను టెస్ట్ చేయడం కోసం .. హాస్పిటల్ కి వచ్చిన అమాయక కుటుంబాలను టార్గెట్ చేయడం వంటి కథలు గతంలో వచ్చాయి. అయితే అందుకు భిన్నమైన ఒక కథతో రూపొందినదిగా 'డోస్' కనిపిస్తుంది.

ఇద్దరు డాక్టర్ల మధ్య ప్రేమ వ్యవహారం, వారి వృత్తిపై ఎలాంటి ప్రభావం చూపించిందనేది ఈ కథలోని సారాంశం. ఈ కథ మొదలైన మొదటి అరగంట వరకూ, ఏం జరుగుతుందనేది మనకి అర్థం కాదు. ఆ తరువాతనే ఒక్కో విషయం ప్రేక్షకులకు అర్థమవుతూ ఉంటుంది. హీరో అనుమానాలు .. అన్వేషణలతో ఫస్టు పార్టు, అందుకు సంబంధించిన పోలీస్ ఆఫీసర్ ఇన్వెస్టిగేషన్ తో సెకండ్ పార్టు సాగుతాయి. ఆడియన్స్ కూడా తమకి తెలియకుండానే ఇన్వెస్టిగేట్ చేయడం మొదలుపెడతారు. వాళ్ల సందేహాలు నర్సులు .. జూనియర్ డాక్టర్ల చుట్టూ తిరుగుతూ ఉంటాయి.

ఇలాంటి కథలలో నేరస్థులు ఎవరనేది ఎలాంటి పరిస్థితులలో ఆడియన్స్ గెస్ చేయకూడదు. గెస్ చేశారంటే ఆ కథ .. స్క్రీన్ ప్లే చాలా బలహీనంగా అల్లుకోవడం జరిగిందని అర్థం చేసుకోవాలి. ఈ కథలో కూడా కొన్ని పాత్రలపైకి అనుమానాలు వెళతాయి. అయితే కావాలని ఆడియన్స్ దృష్టిని అటు వైపు తీసుకెళ్లినట్టుగా అనిపించదు. ఆ తతంగం చాలా సహజంగా జరిగిపోతుంది. ఇక అసలైన నేరస్థులు ఎవరనేది కూడా దర్శకుడు చెప్పేంత వరకూ చాలామంది కనుక్కోలేరు.

ఈ కథలో సస్పెన్స్ ఉంది .. మిస్టరీ ఉంది. సైకలాజికల్ థ్రిల్లర్ జోనర్లోనే నడుస్తుంది. అయితే సాధ్యమైనంత వరకూ సహజత్వానికి దగ్గరగా చూపించడానికి ప్రయత్నించారు. ఎలాంటి హడావిడి లేకుండా సింపుల్ గా జరిగిన ఈ ఆవిష్కరణ కొంతవరకూ ప్లస్ అయితే, మరికొంతవరకూ మైనస్ అయిందని కూడా చెప్పుకోవచ్చు. నటీనటుల నటన గురించి చెప్పుకునేంత స్థాయిలో పాత్రలను మలచలేదు. విష్ణుప్రసాద్ ఫొటోగ్రఫీ .. గోపీసుందర్ నేపథ్య సంగీతం ఫరవాలేదు. శ్యామ్ శశిధరన్ ఎడిటింగ్ వర్క్ కూడా ఓకే. సహజమైన మలుపులు .. గెస్ చేయలేని ట్విస్ట్ ఈ కథకి ప్రధానమైన బలంగా కనిపిస్తాయి అంతే.

సినిమా వివరాలు
సినిమా పేరు: డోస్
విడుదల తేదీ: 2026-07-10
తారాగణం: సిజు విల్సన్, దృశ్య రఘునాథ్,
అశ్విన్ కుమార్, క్రిషా కురుప్, జగదీష్, మధుపాల్
దర్శకుడు: అభిలాష్ నాయర్
సంగీతం: గోపీ సుందర్
బ్యానర్:–
సమీక్ష: పెద్దింటి
మోతాదు రేటింగ్: 5కి 2.25

Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662